


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 330 • పేజీలు : 12 • గురువారం 22 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


◆ శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

◆ పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు

◆ ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే చివరి రోజు కావాలి

◆ విచారణలో పోలీసులు అలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా!

◆ డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించండి

◆ ఏపి పోలీసు శాఖ ప్రతిష్ఠ మళ్లీ నిలబెడదాం

◆ ప్రజల భద్రతకు భరోసా ఇద్దాం

◆ మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి

◆ హోంశాఖలో రివ్యూలో చంద్రబాబు నాయుడు



# గంజాయి,డ్రగ్స్‌ను తరిమేయండి

అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తిస్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని మిగతా 7లో

# 45 ఏళ్లలో తొలిసారి

◆ పోలెండ్‌లో దిగిన భారత ప్రధాని నరేంద్ర మోదీ

◆ భారత్,పోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తి

◆ రెండు రోజులపాటు పోలెండ్‌లో పర్యటించనున్న నరేంద్ర మోదీ

◆ మరింత శక్తివంతమైన బంధాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందా?

◆ గత రెండేళ్లుగా ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం వేళ..



పోలెండ్,ఆగస్టు 21 : రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోలెండ్ చేరుకున్నారు. భారత్, పోలెండ్‌ల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గత 45 మిగతా 7లో

## వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

- దేశంలో ముందస్తు చర్యలకు దిగిన కేంద్రం
- కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ



న్యూఢిల్లీ,ఆగస్టు 21 : మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ మిగతా 7లో

## ఆర్‌బిఐ గవర్నర్‌కు ఉత్తమ ర్యాంక్

- సత్తాకు ఇది నిదర్శనమని... అభినందించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఆగస్టు 21 : ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారి ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన మిగతా 7లో

## మాజీ ఎమ్మెల్యే ఆళ్లకు గట్టి షాక్

- రాజకీయ కక్షల కోసం కోర్టులను వేదికగా చేసుకోరాదు
- ఓటుకు నోటు కేసులో ఘాటుగా స్పందించన సుప్రీం
- చంద్రబాబును కేసులో చేర్చాలన్న పిటిషన్ కొట్టివేత






## నిబంధనల అమలులో విఫలం..!

7 లో

ట్రాఫిక్ పోలీసులపై ఏపి హైకోర్టు ఆగ్రహం

## అచ్యుతాపురం ఘటన..



- క్షతగాత్రులకు మంచి వైద్య సదుపాయాలు అందించండి
- పేలుడు ఘటనపై మాజీ సీఎం జగన్ దిగ్భ్రాంతి

అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో రియాక్టర్ పేలుడు ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ మిగతా 7లో

## సవాళ్లను అధిగమిస్తూ విజయం సాధించాలి

ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





విశాఖ,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన గనులు భూగర్భ శాస్త్రం మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అసమానతలను ఎదుర్కొంటూ రాణిస్తున్న ఆర్ఐ ఎన్ఎల్ కలెక్టివ్ శక్తికి అభినందనలు తెలిపారు.గనులు అండ్ భూగర్భ మిగతా 7లో

## ఎపిలో కొత్త పాస్ పుస్తకాలు




- కసరత్తు ప్రారంభించిన రెవెన్యూ శాఖ
- గతంలో మాదిరి తప్పులు లేకుండా చర్యలు

అమరావతి,ఆగస్టు 21(ఆంధ్రపత్రిక): రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు మొదటి వారంలో ప్రారంభించనున్న రెవెన్యూ సదస్సుల్లో మిగతా 7లో

## అభివృద్ధి అందరి బాధ్యత

◆ బిజెపి సిద్ధాంత బలంతో వెళుతోంది..

◆ సభ్యత్వ నమోదుపై అవగాహన అవసరం

◆ ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి



విజయవాడ, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): విజయవాడ నగరంలో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉదయం మిగతా 7లో

## అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదం



◆ రియాక్టర్ పేలి 16 మంది మృతి ◆ క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు ◆ క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించాలి ◆ మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

అనకాపల్లి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 16 మంది చనిపోగా.. 50 మందికిపైగా తీవ్ర గాయాలు అయ్యాయి. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలి ప్రమాదం సంభవించిది. ఈ మిగతా 7లో



## విపరీతంగా పెరిగిన నేరాలు

◆ నిఘా నేత్రంతో నేరాలకు అడ్డుకట్ట

◆ వైకాపా ప్రభుత్వం శాంతి భద్రతలను పూర్తిగా నిర్వీర్యం

◆ ఎక్కువగా పెరిగిన సైబర్ నేరాల సంఖ్య

◆ ఎపి హోంమంత్రి అనిత

అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): గత వైకాపా ప్రభుత్వం శాంతి భద్రతలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, నేరాలు మిగతా 7లో

## ఎమ్మెల్సీగా బొత్స ప్రమాణం..

- మండలిలో విపక్ష నేతగా నియామకం - సమస్యలపై పోరాడుతామన్న బొత్స - ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి



అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక): వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తన చాంబర్‌లో బొత్సతో ప్రమాణం చేయించారు. ఆ వెంటనే బొత్సను మండలిలో విపక్షనేతగా మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# నిగ్రహం కోల్పోతున్న నేతలు!

విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా.. ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేదుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగాసచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు.రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# బ్రిటీషర్లను గడగడ లాడించిన తెలుగు బిడ్డ అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై,భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధిగాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మై, చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. 1922 ఆగష్టు 22న మన్యంలో తిరుగుబాటు ప్రారంభం అయింది. రంపచోడవరం ఏజన్సీలోని చింతపల్లి పోలీసు స్టేషనుపై 300 మంది విప్లవ వీరులతో రాజు దాడిచేసి, రికార్డులను చింపివేసి, తుపాకులు, మందుగుండు సామాగ్రిని తీసుకు వెళ్ళారు. మొత్తం 11 తుపాకులు, 5 కత్తులు, 1390 తుపాకీ గుళ్ళు, 14 బాయొనెట్లు తీసుకువెళ్ళారు. ఏమేం తీసుకు వెళ్ళారో రికార్డు పుస్తకంలో రాసి, రాజు సంతకం చేసాడు. అదే ఉత్సాహంతో మరుసటి రోజే శరభన్నపాలెం వెళ్ళి, భోజనాలు చేసి ఆ రాత్రే ఆగష్టు 23న – కృష్ణదేవు పేట పోలీసు స్టేషనును ముట్టడించి, ఆయుధాలను తీసుకు వెళ్ళారు. ముందుగా పోలీసులను భయపెట్టి బయటకు పంపేశారు. 7 తుపాకులు, కొన్ని మందుగుండు పెట్టెలు మాత్రం లభించాయి. ఆగష్టు 24న – వరుసగా మూడవ రోజు – రాజవొమ్మంగి



పోలీసు స్టేషనుపై దాడి చేసారు. అయితే ఈసారి పోలీసుల నుండి కొద్దిపాటి ప్రతిఘటన ఎదురైంది. అక్కడ ఆయుధాలు దోచుకోవడమే కాక, అక్కడ బందీగా ఉన్న వీరయ్య దొరను కూడా విడిపించారు. ఈ మూడు దాడులలోను మొత్తం 26 తుపాకులు, 2500కు పైగా మందుగుండు సామాగ్రి వీరికి వశమయ్యాయి. రామరాజు పోరాటంలో అత్యంత సాహసోపేతమైనది అడ్డతీగల పోలీసు స్టేషనుపై అక్టోబర్ 15న జరిపిన దాడి. మొదటి దాడులవలె కాక ముందే సమాచారం ఇచ్చి మరీ చేసిన దాడి ఇది. అక్టోబర్ 19న రంపచోడవరం స్టేషనును పట్టపగలే ముట్టడించారు.4మాసాల విరామం తర్వాత1923 ఏప్రిల్ 17న రాజు కొద్దిమంది అనుచరులతో అన్నవరంలో ప్రత్యక్షమయ్యాడు. రాజు బృందం స్టేషనుకు వెళ్ళారు. విప్లవకారులు 1923 జూన్ 10న ధారకొండ, కొండకంబేరు మీదుగా మల్కనగిరి వెళ్ళి పోలీసు స్టేషను, ట్రెజరీపై దాడి చేసారు .2-9-1923న రామవరం ప్రాంతానికి కమాండర్‌గా ఉన్న అండర్‌వుడ్ సైనికులకు, మన్యం వీరులకు భీకరమైన పోరాటం జరిగింది. సెప్టెంబర్ లో రాజు ముఖ్య అనుచరుడైన గాము మల్లుదొర పోలీసులకు దొరికి పోయాడు. సెప్టెంబరు 22న విప్లవ కారులు పాడేరు పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అక్టోబరు 26న గూడెం సైనిక స్థావరంపై దాడి చేశారు. మన్యం ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నారో వివరించి, వారికి ఈ బాధలనుండి విముక్తి ప్రసాదించడానికి తాను లొంగి పోవాలని నిశ్చయించు కున్నట్లు చెప్పాడు. తనను ప్రభుత్వానికి పట్టి ఇచ్చినవారికి పదివేల రూపాయల బహుమతి లభిస్తుందని, కనుక తనను ప్రభుత్వానికి పట్టి ఇమ్మని కోరాడు. కాని తాను అటువంటి నీచమైన పని చేయ జాలనని మునసబు తిరస్కరించాడు. తరువాత,1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంనుండి, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# భాస్కరాచార్యుడు

ప్రపంచం ఋణపడి ఉన్న భారతీయ శాస్త్రవేత్త భాస్కరాచా ర్యుడు.మన దౌర్భాగ్యం, అలసత్వం కొద్దీ గురుత్వాకర్షణను న్యూటన్ కనుగొన్నాడని పాశ్చాత్యులు చెబితే అదే నిజమని అనుకొని మోసపోతున్నాము.ఒక భారతీయుడిగా సనాతన భాంతదేశం మరియు గణిత శాస్త్రవేత్తలలో భాస్కరాచార్యుడు చిరస్మరణీయుడు.ఇప్పటికీ ఇతను కనుగొన్న కొన్ని గణిత సూత్రాలు పాశ్చాత్యశాస్త్రవేత్తలను ఆశ్చర్యంలో పడవేస్తున్నాయి.చిక్కుముడి గణిత సమస్యలను సంధించడంలో భాస్కరులు అగ్రగణ్యులు.పాశ్చాత్య ప్రపంచం ఇంకా గణితంలో ఓనమాలు దిద్దుకుంటున్న సమయంలోనే బీజగణిత, గ్రహగణితం మొదలగునవి కనుగొన్నారు.భాస్కరులు క్రీ.శ.1114 సంవత్సరంలో మహారాష్ట్రలోని విజ్జదిత్ (విజయపురం) అనే గ్రామంలో జన్మించాడు.చిన్నపటి నుండే గణితం లో అనేక పరిశోధనలు ప్రారంభించాడు. వీరు ప్రపంచప్రఖ్యాతి గాంచడానికి కారణమైన సంఘటన ఒకటుంది...భాస్కరులు జ్యోతిష్యంలో మంచి దిట్ట.ఇతను ముహూర్తాలు లెక్కపెట్టే పద్ధతి ఏమిటంటే కుండలలో ఇసుక, నీళ్ళు వేసి వాటికి క్రింద చిన్న చిల్లులను పెట్టి ఆ కుండలను ఒకదానిపై ఒకటి ఉంచి వాటిలోని నీటి చుక్కలు క్రిందకు పడే సమయం బట్టి ముహూర్తాలను, శుభాశుభాలను లెక్కించేవాడు.ఇలానే ఒకసారి తన కుమార్తె (పేరు లీలావతి) పెళ్ళి కొరకు ముహూర్తం నిర్ణయించాడు.తన కుమార్తె జాతకంలో వైధవ్యం ఉన్నదని తెలుసుకొని దానిని పోగొట్టడానికి తనే స్వయంగా ముహూర్తం నిర్ణయించాడు.కాని భగవత్ సంకల్పం మరో విధంగా ఉంది.ముహూర్తనిర్ణయానికి ముందు లీలావతి ఒకరోజు ఆడుకుంటూండగా తన ముక్కుపుడక లోని ముత్యం ఆ కుండలలోని పై కుండలో జారవిడుచుకొంది.ఆ ముత్యం చిల్లుకు అడ్డుపడి నీటిచుక్కల లెక్కపడు సమయం మారింది.దీని వలన భాస్కరులు పెట్టిన ముహూర్తం తారుమారయ్యి లీలావతికి పెళ్ళైన సంవత్సరం లోనే భర్త చనిపోయాడు.ఈ దుఃఖం భరించలేక పోయిన భాస్కరులు తను మరియు లీలావతి ఆ దుఃఖం నుండి బయటపడడానికి లీలావతికి గణితం నేర్పి



ంచి తను కూడా గణితంపై తీవ్ర పరిశోధన చేసాడు. పరిశోధనల వలనే ఎన్నో కొత్త గణిత ప్రక్రియలు, సిద్ధాంతాలు కనుగొని ప్రపంచప్రఖ్యాతుడయ్యాడు. తన కుమార్తెకు కూడా పేరుతెచ్చి పెట్టాడు.సిద్ధాంత శిరోమణి గ్రంథం (భాస్కరులు ప్రపంచానికి అందించిన కానుక):-1150వ సంవత్సరంలో రచించిన "సిద్ధాంత శిరోమణి" అను గ్రంధం భాస్కరులకు ఖ్యాతిని గణితప్రపంచానికి అమూల్యమైన కానుకను అందించినది.

**ఇందులో భాగాలు నాలుగు:**

1. లీలావతి(అంకగణితం)
2. బీజగణితం
3. గోళాధ్యాయ(గోళాలు,అర్ధగోళాలు)
4. గ్రహగణితం

ఈ గ్రంథం సున్న (0) యొక్క ధర్మాలను, "పై" యొక్క విలువను, వర్గాలను, వర్గమూలాలను, ధనాత్మక-ఋణాత్మక అంకెలను, వడ్డీలెక్కలను, సమీకరణాలను గురించి తెలియజేస్తుంది.మరియు పాశ్చాత్యులు గత శతాబ్దంలో కనుగొన్నామనుకొంటున్న కరణులు, వర్గ సమీకరణాలను, అనంతం (ఇన్‌ఫినిటీ) ని కనుగొని చర్చించి, వాటిని సాధించింది.సమీకరణాలను వాటి 3వ, 4వ ఘాతం వరకు సాధించింది. త్రికోణమితిని కూడా చాలా చర్చించింది.లిమన దౌర్భాగ్యం మరియు అలసత్వం కొద్దీ గురుత్వాకర్షణను న్యూటన్ కనుగొన్నాడని పాశ్చాత్యులు చెబితే అదే నిజమని అనుకొని మోసపోతున్నాము.కాని ఈ గ్రంథంలో(న్యూటన్ కన్నా 500 సంవత్సరాల పూర్వమే) భాస్కరుల వాక్యాలను గమనించండి.."వస్తువులు భూమి యొక్క ఆకర్షణ వల్లనే భూమిపై పడుతున్నాయి.కాబట్టి భూమి, గ్రహాలు, చంద్రుడు, నక్షత్రాలు చివరికి సూర్యుడు కూడా ఈ ఆకర్షణ వలనే వాటి కక్ష్యలలో పడిపోకుండా ఉన్నాయి. వాటికి కూడా ఆకర్షణలు ఉన్నాయి."ఇంత స్పష్టంగా వీరు చెప్పినా ఇంకా మనం 'మన ప్రాచీన శాస్త్రవేత్తల' గొప్పతనాన్ని తెలుసుకొనలేక పోతున్నాము.తర్వాతి కాలంలో వీరు ఉజ్జయిని లోని ఖగోళగణితశాస్త్ర సంస్థకు అధ్యక్షుడయ్యారు.ఆ తరువాత ఖగోశాస్త్రం లో ఎన్నో విషయాలు మనకు అందించిన జ్ఞాన బండాగారం భాస్కరచార్యుడు ఆ మహానుభావుడికీ హృదయ పూర్వక పాదాభివందనాలు.

సేనాధిపత్యం రమేష్

# ఆదరణ కరువైన తోలుబొమ్మలాట

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధాన మైనది.తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడం లోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట.ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించ వచ్చు.పూర్వం రాజాస్థానాలలోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు.మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావ న. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది.చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ



వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు.తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది.కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి.రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు.ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు.తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు.తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించి పోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళారూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించుకోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

# ఏపీ ఎన్జీవో సంఘంతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం

- ఎన్జీవో సంఘం కృషి ఫలితమే మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ.....
- మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి కృషి....
- ఏపీ ఎన్జీవో నేత ఎ.విద్యాసాగర్



**విజయవాడ, ఆగస్టు 21, (ఆంధ్రపత్రిక) :** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చేసిన కృషి, పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యాయని సంఘ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగానే మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు సభ్యత్వం తీసుకోవడం ద్వారా సంఘంలో చేరడం అభినందనీయమని ఏపీ ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్ అన్నారు.వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తూ రెగ్యులర్ అయిన ఉద్యోగులకు గాంధీనగర్ లోని ఎన్జీవో హోమ్ లో బుధవారం ఏపీ ఎన్జీవో సంఘ నగర శాఖలో సభ్యత్వం కల్పించే కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ముఖ్య అతిధిగా హాజరై సభ్యత్వ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా దాదాపు 70 సంవత్సరాలకు పైబడి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ఎనలేని కృషిచేయడం జరిగిందన్నారు. నాల్గొవ తరగతి ఉద్యోగులు మొదలుకొని ఉన్నతాధికారి వరకు నేడు ప్రభుత్వం నుండి పొందుతున్న ప్రతి లబ్ది వెనుక ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకుల కృషి పట్టుదల త్యాగాల ఫలితముందన్నారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని దశబ్దాల కాలంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘం ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి కారణంగా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కొత్తగా రెగ్యులరైజ్ అయిన మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన పే ఫిక్సేషన్ తదితర అంశాల పరిష్కారంలో కూడా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొన్న ప్రతి సమస్యకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సహేతుక పరిష్కారం చూపిందన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు నేటి నుండి సభ్యులుగా చేరడం అభినందనీయమని ఇది ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో సంఘం మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరిని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కుటుంబ సభ్యునిగా తాము భావిస్తామన్నారు. ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పడిన ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెట్టడం జరిగిందన్నారు. స్నేహ పూరితమైన వాతావరణంలో ఉద్యోగ డిమాండ్లను దశలవారీగా పరిష్కారించుకొనేలా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా నేతలు డి. సత్యన్నారాయణ రెడ్డి, బి. సతీష్ కుమార్, బీవీ. రమణ, ఎం.రాజుబాబు, ఎం. నాగార్జున రావు, జి. రామ కృష్ణ, డి. విశ్వనాథ్, సిహెచ్ దిలీప్ కుమార్, కె. శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, ఎస్ కె నజీరుద్ధీన్, సిహెచ్ మధుసూధనరావు, వి.వి. ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీనివాస్,షేక్ ఖాసీం,కె. శివశంకర్, విజయ శ్రీ, మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### నేతాజీ స్కూల్ విద్యార్థులతో ఐద్వా నిరసన ర్యాలీ




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 21, (ఆంధ్ర పత్రిక) :** దేశ వ్యాపితంగా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి డిమాండ్ చేశారు. ఇటీవల కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యాన్ని వ్యతిరేకిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో భవానీపురంలోని నేతాజీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బ్యానర్ చేతబూని భవానీపురంలోని క్రాంబ్వేరోడ్డు, ఆర్టీసీ వర్కుషాపు రోడ్డు, పలు వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. వైద్య విద్యార్థినికి న్యాయం జరగాలంటూ పెద్ద పెట్టున విద్యార్థులు, ఐద్వా నాయకులు నినదించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మహిళలకు ముఖ్యంగా విద్యార్థినులపై ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలని కోరారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన సంఘటన చాలా దుర్మార్గమన్నారు. గతంలో జరిగిన సంఘటనలపై సరైన చర్యలు లేకపోవటంతో ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకూ మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వం దేశ వ్యాపితంగా కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషమణి, గాదె ఆదిలక్ష్మి, కె. వెంకటరత్నం, నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ కె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ కె. అరుణ, కె. శిరీష, కె. లావణ్య, టీచర్ గాయత్రి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెడన పి ఎస్ ఇన్చార్జి ఎస్ఐగా గణేష్



**పెడన ఆగస్టు 21, (ఆంధ్ర పత్రిక) :** పెడన పిఎస్ ఇన్చార్జి ఎస్ఐగా గణేష్ బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ప్రస్తుతానికి బంటుమిల్లి లో రెగ్యులర్ ఎస్ఐగా పనిచేస్తున్నారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న సూర్య శ్రీనివాస్ బదిలీపై చిలకల్లు వెళ్లారు. గుడ్లవల్లేరు లో పనిచేస్తున్న సత్యనారాయణ పెడనకు ఎస్సైగా రానున్నారు.

## ఎన్డీఏ కూటమి హయాంలోనే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడుస్తుంది

### తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడ కార్యాలయంలో బుధవారం గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు విజయవాడ పార్లమెంటరీ తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు) మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో జనరంజక పాలన పొందేందుకే తెలుగింటి ఆడపడుచులు అర్ధరాత్రి వరకు మారుమూల గ్రామాలలో సైతం పోలింగ్ బూతులలో క్యూ లైన్ లలో వేచి ఉండి మరీ వారి అమూల్యమైన ఓటుతో దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని నభూతో నభవిష్యతి అన్న చందంగా సువర్ణ పరిపాలనను అందించేందుకు అడుగులు వేయటం జరిగిందన్నారు.

## చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూనసాని నాగబాబు



**కృత్తివెన్ను ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన సేవా సంస్థలు నిర్వహించే పలు సేవా కార్యక్రమాలకు కృష్ణాజిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామానికి చెందిన కూనసాని నాగబాబుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యతలు అప్పగించిన కొణిదల నాగేంద్రబాబు కు అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు శ్రీ రవణం స్వామి నాయుడుకి, ఇల్లూరి సుగుణ బాబుకి, వర్రే హనుమాన్ ప్రసాద్ కి రాష్ట్ర చిరంజీవి యువత పెద్దలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ పదవి ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యాన్ని అప్పగించిందని, ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా తాను నడుచుకుంటానని నాగబాబు తెలియజేశారు. నాగబాబుకు కృష్ణాజిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్ర టరీగా బాధ్యతలు పెడన నియోజకవర్గం కూటమి నాయకులు, ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## దీర్ఘకాలిక అనారోగ్య పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** పద్మ విభూషన్ డా. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలులో సందర్భంగా చిరంజీవి యువత జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షులు వల్లపునేని గోవింద్ గారి అధ్వర్యంలో దిర్గ కాలిక అనారోగ్య పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ లాయర్ పసుపులేటి సత్య శ్రీనివాస్ , మునిసిపల్ కౌన్సిలర్ నూకల సాంబ ,మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు చౌడవరపు జగదీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చౌడవరపు జగదీష్ గారు లిశ్రేయస్సు ప్రాజెక్ట్ వారి లేప్రా సొసైటీలి లోని దిర్గ కాలిక అనారోగ్యం తో బాధపడుతున్న పిల్లలకు 10,000/-రూ వారికి డొనేషన్ ఇచ్చారు ఈ కార్యక్రమం సక్సెస్ చేసిన ప్రేతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్,రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, జగ్గయ్యపేట టౌన్ అధ్యక్షులు జక్కంపూడి మల్లికార్జున్,జగ్గయ్యపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూరం సుధీర్,టౌన్ ఉపాధ్యక్షులు వేముల నరసింహ రాజు,పట్టణ సంయుక్త కార్యదర్శి హరి వంశీ,జిల్లా ఎక్స్క్యూటివ్ మెంబెర్ అరవింద్ కుమార్ మరియు జనసేన నాయకులు వెంకటాద్రి(బబ్లూ),పెండ్యాల శ్యామ్,సుభాకర్,హరీష్,పసుపులేటి గోపి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు కృష్ణా జిల్లా చిరంజీవి యువత జగ్గయ్యపేట నియోజకవర్గం.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్ర పత్రిక) :** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పేరూరి బ్రహ్మ ఉపేంద్ర రావు గారి 5 వ వర్ధంతి సందర్భంగా వారి సోదరుడు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం బిల్డింగ్ కమిటీ చైర్మన్ పిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పేరూరి నరసింహారావు గారి సౌజన్యంతో జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ లో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులను శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో దర్శి విజయ నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ పెళ్లూరి తిరుపతమ్మ, కరిసే జ్యోతి, కొత్తమాసు రామారావు, గుమ్మ మధు, కర్లపాటికొండ, దార రవి, సూర సతీష్, గండు కిషోర్, వరగాని రవి, వి. వెంకటేశ్వరరావు, టి. ప్రసాద్, కె రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం చంద్రబాబునాయుడుకే సాధ్యం



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :**బాధితుడు తుంగా మహేష్ కుటుంబ సభ్యులకు 4,12,000(నాలుగు లక్షల పన్నెండు వేల రూపాయలు) CMRF L.O.Cని అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామానికి చెందిన తుంగ నాగేశ్వరరావు కుమారుడు తుంగా మహేష్ గత కొంతకాలంగా లంగ్స్ ప్రాబ్లంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స చేయించుకోవడానికి హార్దిక పరిస్థితి బాగోలేక బాధపడుతూ ఉంటే ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన తాతయ్య గారు పోలంపల్లి గ్రామంలో బాధితుడు తుంగా మహేష్ గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వైద్యానికి సరిపడినంత (4 లక్షల 12 వేల రూపాయలను) ఆర్థిక సహాయాన్ని L.O.C పత్రాన్ని తీసుకువచ్చి మహేష్ కుటుంబ సభ్యులకు స్థానిక నేతలతో కలిసి తాతయ్య అందజేశారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఇటువంటి సమయంలో వైద్యం అందించడంలో సీఎంఆర్ ఎల్ఓసి అండగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ వర్గీకరణ వద్దు అంటూ పలు కార్యాలయాలు పాఠశాలలు

## వర్తక వాణిజ్య వ్యాపార కేంద్రాలు బంద్ పాటించారు



**ఎ.కొండూరు ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) ;** విజయవాడ... జగదల్పూర్ జాతీయ రహదారిలోని ఎ. కొండూరు మండలం చీమలపాడు గ్రామ మెయిన్ సెంటర్ లో బుధవారం ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మెయిన్ సెంటర్లో మానవహారంతో దళిత ఐక్యవేదిక నాయకులు మేకల రామారావు జంగా కిషోర్ కొచ్చర్ల రాజారావు పంబ గిరిబాబు మేకల డేవిడ్ జంగా స్టాలిన్ ఎం అశోక్ ఆర్ రాజేష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ. ఎస్సీ అంటే 51. ఒక్క ఉపకులాలు వీరికి ఆనాడే రాజ్యాంగంలో రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సముచిత స్థానం ఎస్సీలకు కల్పించినప్పటికీ. మరలా రిజర్వేషన్లు పెట్టటమంటే రాజ్యాంగంను బలహీనపరచడమే అని బాధను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు నిరసిస్తూ సుప్రీంకోర్టు తీర్పును నిరసన వ్యక్తం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అనే నినాదంతో భారత్ బంద్ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. విడదీసి పరిపాలించటం ఎంతవరకు సమంజసం అని వీరు ప్రశ్నిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో అందరికీ సభజిత స్థానం కల్పించాలని వీరుప్రభుత్వం డిమాండ్ చేశారు

## బాల్య వివాహాలకు స్వస్తి పలకండి



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో కొనకంచి అంగన్వాడీ కేంద్రం 1లో సామాజిక వేడుకలు ప్రజారోగ్యం కార్యక్రమంలో బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, దాని వలన జరిగే అనర్ధాలు , అనారోగ్య సమస్యలు గురించి, వివాహ వయస్సు ఆడపిల్లలు కు 18 సంవత్సరాలు, మగ పిల్లల వయస్సు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం జరిపించాలని, అందరూ బాల్య వివాహాలు వ్యతిరేకించాలని , ఎక్కడైనా జరిగితే టోల్ ఫ్రీ నెంబర్:1098 కి ఫోన్ చేయాలని తల్లులు కు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో వాసవ్య మహిళా మండలి నుంచి వెంకటేశ్వరరావు మరియు అంగన్వాడీ కార్యకర్త బిక్కి . లక్ష్మి , ఆయా జానకి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## దాములూరి అమృత బిఎస్పిలో చేరిక



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** నియోజకవర్గం చిల్లకల్లు గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు శ్రీమతి దాములూరి .అమృత నిన్న విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ జే పూర్ణచంద్రరావు ,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బక్క పరం జ్యోతి. పార్టీ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం ఆమెను జగ్గయ్యపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొదమల ప్రభుదాస్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయవలసిందిగా నాయకులు ఆమెను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ బచ్చలకూర పుష్పరాజు ,రాష్ట్ర బిసి నాయకులు శ్రీ పూర్ణ చంద్ర రావు, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ కే వి రత్నం ఆమె కు అభినందనలు తెలిపారు.

## జగ్గయ్యపేటలో చిరంజీవి బర్త్డే వేడుక



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** పద్మ విభూషన్ డా. మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదిన వారోత్సవాలులో సందర్భంగా చిరంజీవి యువత జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షులు వల్లపునేని గోవింద్ అధ్వర్యంలో దీర్ఘ కాలిక అనారోగ్య పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ లాయర్ పసుపులేటి సత్య శ్రీనివాస్ గారు , మునిసిపల్ కౌన్సిలర్ నూకల సాంబ గారు ,మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు చౌడవరపు జగదీష్ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా చౌడవరపు జగదీష్ గారు లిశ్రేయస్సు ప్రాజెక్ట్ వారి లేప్రా సొసైటీలి లోని దిర్గ కాలిక అనారోగ్యం తో బాధపడుతున్న పిల్లలకు 10,000/-రూ వారికి డొనేషన్ ఇచ్చారు ఈ కార్యక్రమం సక్సెస్ చేసిన ప్రేతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్,రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, జగ్గయ్యపేట టౌన్ అధ్యక్షులు జక్కంపూడి మల్లికార్జున్,జగ్గయ్యపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు సూరం సుధీర్,టౌన్ ఉపాధ్యక్షులు వేముల నరసింహ రాజు,పట్టణ సంయుక్త కార్యదర్శి హరి వంశీ,జిల్లా ఎక్స్క్యూటివ్ మెంబెర్ అరవింద్ కుమార్ మరియు జనసేన నాయకులు వెంకటాద్రి(బబ్లూ),పెండ్యాల శ్యామ్,సుభాకర్,హరీష్,పసుపులేటి గోపి,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## కేడీసీసీ బ్యాంకు కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం చేసి

# మెరుగైన సేవలు అందించాలి

### కేడీసీసీ బ్యాంకు పర్సన్ ఇన్చార్జి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** కేడీసీసీ బ్యాంక్ కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం గావించాలని, మెరుగైన సేవలు అందించాలని కేడీసీసీ బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు.కేడీసీసీ బ్యాంక్ మహాజనసభ బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బ్యాంకు పర్సన్ ఇన్చార్జి, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.తొలుత బ్యాంకు సీఈవో ఏ. శ్యామ్ మనోహర్ 2024 మార్చి 31వ తేదీతో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు యొక్క ఆస్తి, అప్పుల పట్టిక, లాభనష్టముల ఖాతా మరియు ఆడిట్ రిపోర్టుతో కూడిన వార్షిక నివేదిక సభకు సమర్పించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర గల కేడీసీసీ బ్యాంకు అనేకసార్లు నాబార్డ్ అవార్డులు అందుకుందన్నారు. కేడీసీసీ బ్యాంకు బ్యాంకింగ్ సేవలు మరింత విస్తృతం చేయడానికి చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం గావించాలని, ఈ ప్రక్రియ భారంగా అనుకోకుండా ఒక యజ్ఞం లాగా భావించి బ్యాంకు సిబ్బంది, సహకార సంఘాల సిబ్బంది సమన్వయంతో కంప్యూటరీకరణ గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. తద్వారా బ్యాంకింగ్ సేవలు మరింత సులువుగా ప్రజలకు చేరువవుతాయని తద్వారా సేవలు సరళతరం కాగలవని అన్నారు. ఇప్పటికే అప్డేట్ తో కూడిన హార్డ్వేర్ అందించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను మిషన్ మోడ్ లో చేపట్టాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు ఇప్పటికే అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా సహకార శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఇదొక గొప్ప సంస్కరణ అని గత ఫిబ్రవరి నుండి చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియ అక్టోబర్ 2 నాటికి పూర్తి చేయాలన్నారు. బ్యాంకు సేవలు కోర్ బ్యాంకింగ్ స్థాయికి తీసుకురావాలన్నదే లక్ష్యం అన్నారు. 2024 మార్చి 31 నాటికి సభ్యత్వం, వాటాధనము(షేర్ క్యాపిటల్) 393.70 కోట్లతో 11.96 శాతం వృద్ధి, బ్యాంకు డిపాజిట్లు 3094.40 కోట్లతో 1.31 శాతం వృద్ధి, బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్ సెస్ క్రింద 16.52 శాతం వృద్ధి సాధించినట్లు, రికవరీ 89.25 శాతం సాధించినట్లు వార్షిక నివేదికలో పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు గరిష్టంగా ఒక్కో సంఘానికి 20 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. షేర్ ధనంపై 6 శాతం డివిడెంట్ ప్రకటించినట్లు తెలిపారు.జిల్లాలో 100 శాతం రుణాలు వసూలు చేసిన 65 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ప్రతినిధులకు సమావేశంలో జ్ఞాపికలు అందజేశారు. సిబ్బందికి ఇన్సెంటివ్ ప్రకటించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా డీసివో శ్రీనివాసరెడ్డి, డివిజనల్ కోఆపరేటివ్ అధికారి వి.వి. ఫణి కుమార్, బ్యాంకు జి.ఎం. చంద్రశేఖర్, డిజిఎం ప్రభాకర్, అన్ని పి ఎ సి ఎస్, బ్యాంకు బ్రాంచీల అధికారులు పాల్గొన్నారు.





## మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా నూజివీడులో ఘనంగా మెగా బ్లడ్ క్యాంప్





**నూజివీడు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి యువత ఉమ్మడి కృష్ణాజిల్లా జాయింట్ సెక్రెటరీ సత్రపు సుధీర్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. నూజివీడు పట్టణంలోని రాజీవ్ సర్కిల్ వద్దగల జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు వారి సౌజన్యంతో నిర్వహించిన మెగా బ్లడ్ క్యాంపును నూజివీడు ప్రముఖులు లయన్ కృష్ణ ప్రసాద్, మెగా సీనియర్ అభిమాని కస్తూరి రాము ప్రారంభించారు.. మెగా బ్లడ్ క్యాంప్లో మెగా అభిమానులు, జనసైనికులు, సామాజికవేత్తలు, పలు శాఖల అధికారులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు..ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసేన నాయకులు బొబ్బిలి శ్రీకాంత్, తోట వెంకట్రావు, దిలీప్, పాశం నాగబాబు, సూరిశెట్టి శివ, ఏనుగుల చక్రి, షేక్ ఇమ్రాన్, బజారు దుర్గాప్రసాద్, నెట్ల ఉమామహేశ్వరి, పవన్, రాజేష్ , తెలుగు మహిళ నాయకులు రాధా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, యాచకులకు

# భోజనం ప్యాకెట్లు పంపిణీ



**నూజివీడు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** చిరంజీవి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా బుధవారం నూజివీడు పట్టణంలో వృద్ధులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన చిరంజీవి యువత నూజివీడు నియోజకవర్గం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వమించడం జరిగింది జై చిరంజీవ ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ ముమ్మలనేని సునీల్ కుమార్ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబెర్ రామిశెట్టి తేజస్విని నూజివీడు డివిజన్ అధ్యక్షులు బండారు రాజు నూజివీడు చిరంజీవి యువత మాజీ అధ్యక్షులు ముత్యాల కామేష్ గారునూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు యర్రంశెట్టి రాము నూజివీడు టౌన్ అధ్యక్షుడు షేక్ బాజి నూజివీడు జనసేన పార్టీ ఉపాజాక్షులు ఇంటూరి చంటి నూజివీడు జనసేన మోచర్ల ఎలీషా గారు సిధ్ధార్థ నగర్ నాయకులు కోటి అభి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న సినిమా అయినా పెద్ద విజయాన్ని అందించారు

### కమిటీ కుర్రాళ్ళు నిర్మాత కొణిదెల నిహారిక నగరానికి రాక కొణిదెల నిహారిక



**మచిలీపట్నం ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** చిన్న సినిమా అయినా పెద్ద విజయాన్ని అందించారని ఈ స్ఫూర్తితో మరిన్ని మంచి సినిమాలు తీస్తానని కమిటీ కుర్రాళ్ళు నిర్మాత కొణిదెల నిహారిక అన్నారు. బుధవారం స్థానిక వరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరూ కొత్త నటీనటులతో కమిటీ కుర్రాళ్ళు సినిమానిర్మించడం జరి గిందని, మంచి విజయాన్ని అందించిన సందర్భంగా రాష్ట్రంలోని నగరాల్లో థియేటర్స్ సందర్శించడం జరుగుతుందన్నారు. నిహారిక బుధవారం ఉదయం నగరంలోని పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం స్థానిక వరం సెంట్రల్ మాల్ లో కమిటీ కుర్రాళ్ళు సినిమా విజయోత్సవ సభ జరిగింది. చిత్రంలో నటించిన నటీనటులు పాల్గొన్నారు. కమిటీ కుర్రాళ్ళ విజయవంతం చేయడం పట్ల నిహారిక ఆనందం వ్యక్తంచేసారు. ఇదే స్ఫూర్తితో ముమ్మందు మరిన్ని విజయవంతమైన చిత్రాలు నిర్మిస్తానని అన్నారు.చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఈ చిత్రానికి మంచి గుర్తింపుని ఇచ్చి ప్రేక్షకులు ప్రోత్సహించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ, గడ్డం రాజు, వరం సెంట్రల్ మాల్ అధినేత జల్దు రామ్ నితీష్, తదితరులు పాల్గొన్నారు.

## లలితా నగర్ మెయిన్‌రోడ్డు పనులు ప్రారంభం



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 21, (ఆంధ్రపత్రిక) :** స్థానిక భవానీపురం 42వ డివిజన్‌లోని లలితా నగర్ మెయిన్ రోడ్డు బిటి రోడ్డు పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా యేదుపాటి మాట్లాడుతు గత మూడు సంవత్స రాల క్రితం శిలాఫలకం వేసి ఈ రోడ్డు నిర్మిస్తామని అబద్ధాలు చెప్పి కార్పొరేషన్ ఎలక్షన్ కి వెళ్ళినటు వంటి వైసీపీ నాయకులు కార్పొరేషన్ లో అధికారం ఉండి కూడా ఈ రోడ్డు నిర్మించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే స్థానిక ఎంఎల్ఏ సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. కాగా ఈ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో స్థానిక పెద్దలు నెలకుర్తి వెంకటరావు, తాటికొండ సాయిబాబు, మహ్మద్, పైడి సూరిబాబు కె, నాగభూషణం, పచ్చ మల్లికార్జున, మహంకాళి నాగేంద్ర, రంగయ్య, హెూటల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొత్సను కలిసిన వైసీపీ నేతలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 21, (ఆంధ్రపత్రిక) :** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్స సత్య నారాయణను బుధవారం మధ్యాహ్నం బందరు రోడ్డులో ఉన్న హెూటల్ లెమన్ ట్రీ పార్క్‌లో కలిసిన వైసీపీ నాయకులు పొదిలి చంటి బాబు, కొరగంజి భాను, అల్లం పూర్ణ, మేళం చిన్నా ఆయనకు అభినందనలు తెలియచేసారు.

## నడుపూరులో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణాల తరగతులు



**పెదన, ఆగస్టు 21, (ఆంధ్రపత్రిక) :** పెదన మండలం,నడుపూరు గ్రామంలో ఆత్మా వారి సౌజన్యంతో జిల్లా వనరుల కేంద్రం వారు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం,మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులు మరియు ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఎ డి ఎ కె శ్రీనివాస రావు రైతులను ఉద్దేశించి సమగ్ర కలుపు పోషక,మరియు ఎలుకల యాజమాన్యం గురించి ప్రసంగించారు..ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఏవో బి. పద్మజ ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి నూరున్నిసా వి ఎ ఎ మంజూష, సర్పంచ్ చీర్ల అనూష కన్నెపొటి సాయి కిరణ్ పరసా చిన్నా చీర్ల కృష్ణంరాజు చీర్ల శివకృష్ణ మోహన్రావు రైతులు పాల్గొన్నారు.

### మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపితే

## కఠినమైన చర్యలు తీసుకుంటాం

### ఎస్సై చల్లా కృష్ణ హెచ్చరిక



**ఎ.కొండూరు ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారి లోనిఎ. కొం దూరు మండలం కంభంపాడు మెయిన్ సెంటర్లో బుధవారం వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపిన ట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడుపుతూ అవగాహన లేక పోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున మైనర్ బాలురను ద్విచక్ర వాహనాలు నడప రాదని ఈ సందర్భంగా ఎస్సై చల్లా కృష్ణ పేర్కొన్నారు. మైనర్లై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాహనాలకు సరైన రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి చాలానా విధించడం జరిగిందన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తే అలాంటి వాహనాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ చల్లా కృష్ణ హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమ నిర్వహణపై

## అధికారులకు శిక్షణా కార్యక్రమం




**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** ఈ ఖరీఫ్ సీజనులో మండలానికి ఒకటి చొప్పున జిల్లాలోని అన్ని మండలాల్లో ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ నిమిత్తం రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో అనుసంధానించి, మేలైన వ్యవసాయ పద్ధతుల పొలంబడి కార్యక్రమాలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఈ పథకము సమర్థవంతంగా అమలు చేయాలనే సంకల్పంతో జిల్లా వ్యవసాయ అధికారిణి, శ్రీమతి సాకా నాగమణెమ్మ గారి ఆధ్వర్యంలో విజయవాడలోని ఏ .పి .ఏ .ఓ అసోసియేషన్ హాలులో వ్యవసాయశాఖ లోని డివిజన్ మరియు మండల స్థాయిల అధికారులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ గారు, కమిషనేర్ అఫ్ అగ్రికల్చర్ వారి కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, బాలు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్, డిటిసి, డిఆర్ సి, టి. మాధవి లత, జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులకు మరియు జిల్లా వ్యవసాధికారి కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. బాలు నాయక్ గారు మాట్లాడుతూ విత్తనం నుండి విక్రయం వరకు సమగ్ర ఎరువుల యాజమాన్యము, సమగ్ర సస్య రక్షణ, సమగ్ర కలుపు యాజమాన్యము మరియు సమగ్ర నీటి యాజమాన్యము వెరసి సమగ్ర పంటల యాజమాన్యము, నిర్వహణ మరియు మేలైన వ్యవసాయ పద్ధతుల్లో అవగాహన కల్పించి, సాంకేతికంగా సుశిక్షితులుగా చేసి, పర్యావరణ అనుకూల సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపి, అవసరమైన మేర మాత్రమే ఎరువులు, పురుగుమందులు వాడుతూ, సాగు ఖర్చు తగ్గించుకొని, అధిక పంట దిగుబడులు పొంది రైతులకు సాధికారత కల్పించడమే ఈ ఇండి గ్యాప్ పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.రైతులు ఎఫ్ .పి . ఓ లలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఇండ్ . గ్యాప్ పద్ధతులు పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ వారి ద్వారా రైతులు స్కోప్ సర్టిఫికెట్ ను పొందడంవంటి అంశాలను వివరించారు. ఏ పి సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ వారి స్కోప్ సర్టిఫికెట్ ను ఇచిన పిదప డిజి రెడీ సర్టిఫికెట్ ను ఎఫ్ .పి. ఓ వారు పొందవచ్చునని తెలియజేశారు. దీని ద్వారా 135 దేశాలలో సొంతంగా రైతు లేదా రైతు గ్రూపులు వారి ఉత్పత్తులను అమ్ముకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయాల మీద . పొలంబడి కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించవలసినదిగా సూచించారు.

## ది అల్టిమేట్ పార్టీ స్మార్ట్ ఫోన్ ఒప్పో ఎఫ్ 27 5జి




**విజయవాడ, గస్టు 21( ఆంధ్రపత్రిక) :** కొత్త హాలో లైట్ కలిగి ఉన్న ఒప్పో ఎఫ్27 5జిని భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మీరు వినే సంగీతానికి అనుగుణంగా వెనుక భాగంలో ఎల్ఈడి సర్కిల్, అలాగే అధునాతన ఏఐ కెమెరా ఫీచర్లు మీరు స్నేహితులతో షేర్ చేయగలిగిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగల పార్టీ చిత్రాలను కలెక్ట్ చేసుకునేందుకు ఇది మిమ్మల్ని అనుమతిస్తుంది. అంబర్ ఆరెంజ్, ఎమరాల్డ్ గ్రీన్ అనే రెండు రంగుల్లో, 128 జిబి స్టోరేజ్ తో రూ.22,999లకు, 256 జిబి వేరియంట్ రూ. 24,999 ధరలో ఒప్పో ఎఫ్ 27 5జి లభిస్తుంది. ఫోన్ ను డెస్క్ పై ఉంచినప్పుడు మీకు సందేశాలు, అప్డేట్లను నిశ్శబ్దంగా తెలియజేసేందుకు ఈ హాలో లైట్ కాన్ఫిగర్ చేస్తుంది.

## కోడూరులో భారత్ బంద్ ప్రశాంతం



**కోడూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండలంలో బందు ప్రశాంతంగా జరగటానికి సహకరించిన ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముదు జాగ్రత్తగా ఎస్సై పి శిరీష ముఖ్యమైన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేసింది. వ్యాపారవేత్తలు ప్రభుత్వ కార్యాలయాలు SC ST సబ్ కోటా: బుధవారం ఉదయం 6 గంటల నుంచి భారత్ బంద్.. పాఠశాలలు, వ్యాపార సముదాయాలు మూసివేత! ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కొన్ని వర్గాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ తీర్పునకు వ్యతిరేకంగా బుధవారం భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్ని రాష్ట్రాల్లోనూ సంపూర్ణంగా బంద్ పాటించాలని రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి కోరుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు. సున్నితమైన అంశం కావడంతో దీనిపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ బంద్‌కు కొన్ని సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం బంద్ నిర్వహిస్తున్నట్టు దళిత మహాసభ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, రవాణా, వాణిజ్య, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు బంద్‌కు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కోడూరు మండల లోని దళిత సంఘ నాయకులు వెన్న ప్రసాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, బత్తుల రాజు మాల మహానాడు కన్వీనర్, ఎఫ్ ఆర్ టి ఐ కన్వీనర్ అవనిగడ్డ నియోజకవర్గం టి సౌరి గుంటూరు గిరి పర్సావెత్తుని యాకోబు ముక్కు వెంకటేశ్వరరావు ఎంపీటీసీ సభ్యులు లింగం ఆంతోని ,మద్దాల జానకిరామయ్య ఆర్య సుధాకర్ రావు ,ఆరే ప్రకాశం ,పులి రామకృష్ణ బత్తుల నాగేశ్వర రావు ఆరిగి జై రావు, పరసాబెట్టిన నవీన్, కనపర్తి శేషు, బత్తుల కిషోర్ ,బత్తుల రాజ కుమార్ భక్తుల రవి గుంటూరు సన్నీ పందు రమేష్ పరసా బత్తిన ఆంధ్రియ దొవారి పాలసుందర్ చిన్ని, గొరుముచ్చు రాఘవేంద్రరావు దాసి వెంకట కోటేశ్వరరావు, మేరుగు ప్రసాదు దాసి వెంకట కోటేశ్వరరావు, బలుసుపల్లి శివ, డొక్కా శ్యాంబాబు మద్దాల మహేష్ ప్రతి ఒక్కరు కూడా బంద్ కు సహకరించారు.

### గంపలగూడెం మండలంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

# సుడిగాలి పర్యటన



**తిరువూరు ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** గంపలగూడెం మండలం లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ బీసీ కాలనీ లలో రోడ్లు డ్రైనేజీలు అంతర్గత రహదారులను పరిశీలించారు. అనంతరం గంపలగూడెం మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యలను వివిధ హెూదాల్లో ఉన్న నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెమలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని విద్యార్థినీలతో కలిసి చేశారు. విద్యార్థినీలకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. ఇటీవల అప్పుల బాధ తాళలేక మృతి చెందిన చిట్టి బొమ్మ చిన్న కృష్ణ అనే రైతు కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.20,000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పెనుగొలను గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన బొలగాని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.10,000 వేలుఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఇటీవల వర్షాలకు కొట్టుకుపోయిన కట్టలేరు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులను వేధిస్తున్న కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 21, (ఆంధ్ర పత్రిక):** పాఠశాలలో చదువుతున్న బాలికలను వేధిస్తున్న కీచక ఉపాధ్యాయునికి విద్యార్థినుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం జరిగింది. కీచక ఉపాధ్యాయుడి వల్ల తమకు ఎదురవుతున్న ఇబ్బందులు విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. వివరాల్లోకి వెళితే బుధవారం కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయుడు ఆ పాఠశాలలో చదువుతున్న బాలికలపై ఒంటి మీద చెయ్యి వేసి శునకానందం పొందుతున్నాడు. బాలికలు ఎంతో ధైర్యంతో స్కూల్ యాజమాన్యానికి, తల్లిదండ్రులకి అతనిపై చెప్పడంతో స్కూలుకు వచ్చిన తల్లిదండ్రులు ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేశారు. స్కూలు యాజమాన్యం కీచక ఉపాధ్యాయుడిని పోలీసులకు అప్పచెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కొత్తపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# స్థిరమైన పట్టణాభివృద్ధి ప్రణాళిక అమలులో ప్రభుత్వం



**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** స్థిరమైన పట్టణాభివృద్ధి ప్రణాళిక అమలులో ప్రభుత్వం, స్థిరాస్తి రంగం మధ్య పరస్పర సహకారం అవసరమని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నెరెడ్కో) సెంట్రల్ జోన్ నేతృత్వంలో స్థిరాస్తి రంగ ప్రముఖులు, అమాత్యులు, పార్లమెంటు, శాసన సభ్యులతో బుధవారం నగరంలోని ఎన్ఏసి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర విజన్‌ను సాధించే క్రమంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల పెంపు, స్థిరమైన వృద్ధి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుందన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పలు విధాన సంస్కరణలు చేపడుతుందన్నారు. పారదర్శకతతో విధానాలు అమలు చేస్తూనే ప్రభుత్వపరమైన ప్రక్రియలను సులభతరం చేయటం తమ ధ్యేయమన్నారు. రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన ధరలకు గృహాలను అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రీన్ బిల్డింగ్ విధానాలు, సౌర శక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణతో సహా స్థిరాస్తి రంగ స్థిరమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ముందడుగు వేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవటం ద్వారా స్థిరాస్తి రంగం ముందడుగు వేయాలని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరాల మధ్య మెరుగైన అనుసంధానంతో రియల్ ఎస్టేట్ వృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యుడు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా స్థిరమైన పద్ధతులను అనుసరిస్తూ స్థిరాస్తి రంగం ముందడుగు వేయాలన్నారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రియల్ పరిశ్రమపై ఆధారపడి వేలాది అనుబంధ రంగాలు మనుగడ సాగిస్తున్నాయన్నారు. తగిన చొరవతో ప్రయత్నిస్తే టైర్-2, టైర్-3 నగరాల్లో సైతం రియల్ రంగం వృద్ధికి అవకాశాలున్నాయన్నారు. పెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్ మాట్లాడుతూ పెట్టుబడి ఆకర్షణను పెంచేలా రోడ్లు, ప్రజా రవాణా, నీటి సరఫరా, వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులపై మరింత చర్చ జరగాలన్నారు. గన్నవరం ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణలో రియల్ ఎస్టేట్ రంగం పాత్ర అత్యంత కీలకమైందని, గత పాలకులు దీనిని విస్మరించారన్నారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నెరెడ్కో) రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న సవాళ్లను పరిష్కరించుకుని, అవకాశాలను అందిపుచ్చుకోవటంలో నారెడ్కో రాష్ట్ర ప్రభుత్వం మధ్య సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ పట్టణాభివృద్ధి ప్రాజెక్టులలో నారెడ్కో సభ్యులకు క్రియాశీల భాగస్వామ్యం కల్పించాలన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ సంపన్నమైన, సుస్థిరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రభుత్వం, నారెడ్కోల భాగస్వామ్యం విశ్వాసం అవసరమన్నారు. భూసేకరణ, నిబంధనలు, వనరుల సేకరణ వంటి అంశాలలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా అమాత్యులు, పార్లమెంటు, శాసన సభ్యులను నారెడ్కో ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమావేశంలో శాసనసభ్యులు గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్, నారెడ్కో రాష్ట్ర కార్య నిర్వాహణ ఉపాధ్యక్షుడు పరుచూరి కిరణ్, సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి కెవి రమణ, కోశాధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ వెండర్స్ సమస్యను కమీషనర్కు వివరిస్తాం

### శాసనసభ్యులు గద్దె రామమోహన్



**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** బెంజి సర్కిల్ ట్రెండ్ సెట్ మాల్ ఆటో స్టాండ్ వద్ద ప్లై ఓవర్ క్రింద రోడ్డు ప్రక్కన చిరువ్యాపారం చేసుకునే స్ట్రీట్ వెండర్స్ సమస్యను మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళి వారి సమస్యను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని శాసనసభ్యులు గద్దె రామమోహన్ తెలిపారు.బుధవారం ఉదయం బెంజిసర్కిల్ ప్లై ఓవర్ క్రింద కార్పొరేషన్ వారు చిరువ్యాపులను తీసివేయించిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ అధికారులు బెంజిసర్కిల్ ప్లై వోవర్ క్రింద ఉన్న బడ్డీకొట్లు, తోపుడుబళ్ళు, టిఫిన్ బళ్ళను తొలగించడం. జరిగిందన్నారు. ఈ చిరువ్యాపారులంతా పేదవారని, వారికి ఈ వ్యాపారాలు తప్ప మరో జీవనోపాధి మార్గాలు లేవన్నారు. అలాగే ఈ ప్రాంతంలో ఆటో కార్మికుల స్టాండ్ను కూడా కొనసాగించాలని అధికారులను కోరి ఆటో కార్మికులకు కూడా అండగా ఉంటామని గద్దె రామమోహన్ చెప్పారు. ట్రాఫిక్ కు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆటో కార్మికులు, చిరువ్యాపారులు వారి పనులు నిర్వహించుకుంనేలా, తాను కమీషనర్ను కలిసి వివరించి చిరువ్యాపారులకు అండగా ఉంటామని గద్దె రామమోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, యలమంచలి దేవేంద్ర, గద్దె రమేష్తో పాటు ఆటో యూనియన్ కార్మికులు ఉన్నారు.

## అమరావతి అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగం భాగస్వామ్యం కావాలి



**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** అమరావతి అభివృద్ధి లో రియల్ ఎస్టేట్ రంగం భాగస్వామ్యం కావాలని మంత్రులు నారాయణ,నాదెండ్ల మనోహర్, కొలుసు పార్ధసారధి పిలుపునిచ్చారు. బుధవారం గురునానక్ కాలనీ లోని ఎన్ ఎ సి కల్యాణ మండపంలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నారెడ్కో ) ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి నాదెండ్ల మనోహర్, శాసన సభ్యులు గద్దె రామమోహన్, బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు,గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్ లు పాల్గొన్నారు.తొలుత మంత్రి నాదెండ్ల మనోహర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారందరిని నారెడ్కో ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా మంత్రులు నారాయణ,నాదెండ్ల మనోహర్, కొలుసు పార్ధసారధి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని విమర్శించారు. ఇసుక కొరత సృష్టించి రియల్ ఎస్టేట్ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసిందన్నారు.రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి కి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.అనంతరం సీఎం చంద్రబాబు దూరదృషి వలనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమం నుద్దేశించి నారెడ్కో రాష్ట్ర అధ్యక్షులు గద్దే చక్రదర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వలన రాష్ట్రం అన్ని రంగల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇసుక ఇబ్బంది వలన రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యిందన్నారు. మూడు రాజధానుల పేరుతో కృష్ణ, గుంటూరు నగరాలు అభివృద్ధి చెందలేదన్నారు.రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల మీద దాడులను సహించం..

### - పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా హామీ



**పామర్రు, ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :**జర్నలిస్టుల మీద దాడులను సహించేది లేదని, తెలుగుదేశం ప్రభుత్వం జర్నలిస్టులను అండగా ఉంటుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చెప్పారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులతో ఎమ్మెల్యే కుమార్ రాజా పలు విషయాలపై చర్చించారు. రెండు రోజుల క్రితం పామర్రు ఎస్టీవీ రిపోర్టర్ వెంకట్ పై జరిగిన దాడిని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా తక్షణమే స్పందించారు. జర్నలిస్టు మీద ఎవరు దాడి చేసినా సహించేది లేదని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా ఇలాంటి దాడుల పట్ల తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. రిపోర్టర్ వెంకట్ కు న్యాయం చేస్తామని, దోషులను చట్టపరంగా శిక్షిస్తామని కుమార్ రాజా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, నాయకులు తలశిల నాగేశ్వరరావు, స్థానిక పాత్రికేయులు నాగరాజు, బాధిత రిపోర్టర్ వెంకట్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టుపై అధికారులతో మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి సమీక్ష సమావేశం



**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** విజయవాడ స్వరాజ్య మైదానంలోని అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టుపై అధికారులతో బుధవారం నాడు వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా..ప్రాజెక్టు వివరాలు, పెండింగ్ పనులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. స్మృతి వనం ప్రాజెక్టును ఏపీఐఐసీ నిర్మిస్తోందని, దాని నిర్వహణ బాధ్యతలు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చూస్తుందన్నారు. నిర్వహణ బాధ్యతలు ఎవరు చూడాలని దానిపై క్లారిటీ లేదని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు.స్మృతివనం నిర్వహణ బాధ్యతలు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చూడాలని మంత్రి సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టి. కన్నబాబు,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య వేణి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన, విజయవాడ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## 15న విజయవాడలో ఇస్కఫ్ రాష్ట్ర కౌన్సిల్




**తెనాలి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర సమితి సమావేశాలు విజయవాడ గాంధీ నగర్ లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంధాలయంలో జరగనున్నాయని సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ కాగితాల రాజశేఖర్ అన్నారు. బుధవారం ఇస్కఫ్ గుంటూరు జిల్లా సమితి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇస్కఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి బిజయ్ కుమార్ పడిహారి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని చెప్పారు. రాష్ట్ర సమితి సభ్యులు అందరూ హాజరు కావాలని కోరుతూ ఇస్కఫ్ సభ్యత్వాలు చేర్పించాలని, సంస్థ బలోపేతానికి కృషి చేయాలని రాజశేఖర్ కోరారు. సమావేశానికి ఇస్కఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గత మూడు నెలల్లో ఇస్కఫ్ నిర్వహించిన కార్యకలాపాలు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత రఘునాథ్,ప్రముఖ రచయిత రంగిశెట్టి రమేష్, బుద్ధభూమి వర్కింగ్ ఎడిటర్ గోలి సీతారామయ్య పాల్గొన్నారు.

## ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీ ఫీచర్లతో జెడ్9ఎస్ సిరీస్ ప్రారంభం




**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన ఫుల్ లోడెడ్ ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ లో ఐక్యూ జెడ్ 9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్ 9ఎస్ 5జీలను విడుదల చేయడం ద్వారా మరోసారి ఇండస్ట్రీ బెంచ్ మార్క్ లను సెట్ చేసింది. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ 'ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగాటాస్కర్స్'- ప్రధానంగా కళాశాల విద్యార్థులు మరియు యువ నిపుణులకు వేగవంతమైన కనెక్టివిటీ మరియు అంతరాయం లేని వినోదం అవసరం. ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ వారిని సులభంగా మల్టీటాస్క్ చేయడానికి శక్తివంతం చేస్తుంది. వారి బిజీ షెడ్యూల్లను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు రోజంతా కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది.ఐక్యూ జెడ్9స్ ప్రో 5జీ స్నాప్డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్ తో పనిచేస్తుంది. ఇది ఆకట్టుకునే 8 ఎల్ ం అన్టూ స్కోర్ తో సెగ్మెంట్ యొక్క వేగవంతమైన కర్వ్డ్ లి స్మార్ట్ ఫోన్ నిలిచింది. ఐక్యూ జెడ్9ఎస్ 5జీ మీడియాటెక్ డైమెన్సిటీ 7300తో పనిచేస్తుంది,. ఇది 7ఎల్ ం AnTuTu స్కోరును సాధిస్తుంది. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సార్, ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీలో అదనంగా 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ లోని రెండు డివైజ్ లు స్లీక్ 7.49 ఎంఎం బాడీని కలిగి ఉన్నాయి. ఇవి తమ సెగ్మెంట్ లో స్లిమ్ కర్వ్డ్ స్మార్ట్ ఫోన్ లుగా నిలిచాయి. స్లిమ్ డిజైన్ ఉన్నప్పటికీ ఇవి 5500 ఎంఏహెచ్ భారీ బ్యాటరీని ప్యాక్ చేస్తాయి మరియు అద్భుతమైన 3డి కర్వ్డ్ అమోఎల్ఇడి డిస్ప్లేను కలిగి ఉంటాయి. ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ లో ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీలో 4500 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్, ఐక్యూ జెడ్9ఎస్ 5జీలో 1800 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్ ఉన్నాయి. డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ కోసం ఐపీ64 రేటింగ్ ఉన్న ఈ రెండు ఫోన్లు ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్ టచ్ ఓఎస్ 14 ఆపరేటింగ్ సిస్టంపై పనిచేస్తాయి. ఐక్యూ Z9s ప్రో ధర 8GB+128GB కోసం INR 24,999 (సమర్థవంతమైన ధర - INR 21,999)బీ 8GB+256GB INR 26,999 (సమర్థవంతమైన ధర INR 23,999) మరియు 12GB+256GBINR 28,999 (సమర్థవంతమైన ధర INR 25,999) లక్స్ మార్బుల్, ఆరెంజ్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఆగస్టు 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి లభ్యం కానుంది. ఐక్యూ9ం 5+, 8+దీం128GB కోసం INR 19,999 (సమర్థవంతమైన ధర - INR 17,999) ధరబీ 8256+కి 21,999 (సమర్థవంతమైన ధర INR 19,999) మరియు 12కి 23,999 (సమర్థవంతమైన ధర INR 21,999), ఓనిక్స్ గ్రీన్, టైటానియం మ్యాట్ కలర్ వేరియంట్లలో ఆగస్టు 29వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి అమ్మకానికి రానుంది.

## కలకత్తాలో ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



**జగ్గయ్యపేట, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని, ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించి చర్యలు తీసుకోవాలని, మహిళ డాక్టర్లకు, మహిళా సిబ్బందికి ప్రతిష్టమైన భద్రత కల్పించాలని, వైద్యుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర వైద్య శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని మహిళలకు, డాక్టర్స్ కు ప్రతిష్టమైన భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలన్నారు. ఈ సంఘటన జరిగి దేశవ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు ఆందోళన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. మహిళలకు రక్షణగా అనేక చట్టాలు తెచ్చుకున్న అమలకు నోచుకోవటం లేదన్నారు. దేశంలో ఉన్న మెడికల్ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా సిబ్బంది నియమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రత్యేక సిబ్బందిని నియమించుకోలేకపోవడం వలన ఇలాంటి సంఘటన జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ట్రైన్ డాక్టర్ కుటుంబాన్ని ఆదుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ఆశ వర్కర్లు జీ రేణుక, సిహెచ్ జ్యోతి, టీ కల్పన, కే బేబీరాణి, టి మాధవి, ఎస్ శారద, మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, మదర్ బీ, మున్సిపల్ వర్కర్స్ పారా ఎలకమ్మ, సిఐటియు నాయకులు కోట రవికుమార్, రావెళ్ళ శేషు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో జాయిన్ అయిన మాజీ సిపిఎం పార్టీ నాయకులు మోచెర్ల ఎలీషా



**నూజివీడు : ఆగస్టు 21, (ఆంధ్రపత్రిక) :** సిపిఎం నూజివీడు మండల మాజీ కార్యదర్శి గా నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నేతగా పనిచేసిన రెగుంట గ్రామానికి చెందిన మోచెర్ల ఎలీషా, జనసేన పార్టీ సిద్ధాంతాలు ,పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నూజివీడు జనసేన పార్టీ కార్యాలయం (ద్వారక థియేటర్ ఎదురు)లో జనసేన పార్టీ నాయకులు సమక్షంలో పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, యర్రంశెట్టి రాము ముమ్మలనేని సునీల్ కుమార్ మెడలో జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలీషా 15 సంవత్సరాలపాటు సిపిఎం లో పనిచేసి పార్టీలోకి రావడం చాలా శుభపరిణామం అని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలు లో పాల్గొని , ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎలీషా గారికి పార్టీ తగిన రీతిలో గుర్తింపు ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము నూజివీడు నియోజకవర్గ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ నూజివీడు టౌన్ నాయకులు షేక్ బాజి ఎం ఎన్ పాలెం నాయకులు ఎస్ కే మస్తాన్ నూజివీడు జనసేన పార్టీ వీరమహిళ పావని కోటి నాయక్ శివ మరియు జన సైనికులు పాల్గొన్నారు

## వైద్య పరిశోధనలకు రేగుల స్వతంత్ర భారతి మృతదేహం

### చివరి కోరిక మేరకు కాటూరు మెడికల్ కళాశాలకు అప్పగింత



**విజయవాడ ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** మృతి అందరిదీ. కాని స్మృతి కొందరికే దక్కుతుంది. ఆ కోవకే చెందుతారు రేగుల స్వతంత్ర భారతి. మరణానంతరం కూడా తాను ఈ సమాజానికి ఏదో రూపంలో ఉపయోగపడాలని భావించారు. హిందూ సాంప్రదా యాలకు భిన్నంగా గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన మృతి అనంతరం పార్ధీవ దేహానికి కర్మకాండలు వద్దని తన కుటుంబ సభ్యులను ఒప్పించి ముందుగానే దానిని వైద్య విద్యార్థుల ప్రాక్టికల్స్ నిమిత్తం అప్పగించేలా అంగీకార పత్రం సిద్దం చేసారు. వయోభారం ఫలితంగా మంగళవారం రాత్రి స్వతంత్ర భారతి విజయవాడలో చనిపోగా ఆమె చివరి కోరిక మేరకు బుధవారం మృత దేహన్ని కాటూరి మెడికల్ కళాశాలకు అప్పగించారు. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ లో ప్రెస్ ఆపరేటర్ గా ఉద్యోగం నిర్వహించిన ఆమె పదవీ విరమణ అనంతరం కూడా అక్కడే ఉంటూ వచ్చారు. గత ఆరునెలల క్రితం ఆరోగ్యం సహకరించకపోవటంతో విజయవాడలోని తన తమ్ముడు రేగుల సతీష్, జయశ్రీ కుటుంబంతో ఉంటున్నారు. భారతికి పిల్లలు లేకపోవటంతో సోదరుని కుటుంబమే అన్ని అయి వృద్ధాప్యంలో అండగా ఉంటూ వచ్చారు. 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జన్మించిన ఆమెకు వారి తల్లిదండ్రులు స్వతంత్ర భారతి పేరిట నామకరణం చేసారు. పేరుకు తగ్గట్టుగానే వ్యవహరిస్తూ, కమ్యూనిస్టు భావజాలంతో గడిపుతూ వచ్చిన ఆమె ఈ నిర్ణయంతో మరణించి పరోక్షంగా జీవించే ఉన్నారు. భారతి దేహాన్ని అనాటమీ (శరీర నిర్మాణ శాస్త్రం) విభాగం తమ పరిశోధనలకు వినియోగిస్తుందని కాటూరి మెడికల్ కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ మృతి అనంతరం సకాలంలో నేత్రాలను స్వీకరించింది. కాటూరు మెడికల్ కళాశాల నుండి వచ్చిన బృందానికి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో దేహాన్ని అప్పగించారు.

## స్కోడా ఆటో ఇండియా నుంచి సరికొత్త కాంపాక్ట్ ఎస్యూవీగా కైలాక్




**విశాఖపట్నం ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** స్కోడా ఆటో ఇండియా నూతన ఉత్పత్తిగా కాంపాక్ట్ ఎస్యూవీ కైలాక్‌ను పరిచయం చేస్తున్నట్టు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా చెప్పారు. ఈ కొత్త కారు గురించి ఫిబ్రవరిలో అధికారికంగా ప్రకటన చేశామన్నారు. అలాగే ఈ కొత్త కారుకి పేరు పెట్టే బాధ్యతను కూడా వినియోగదారులకే ఇచ్చామ న్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్ కూడా నిర్వహించామని, వేలాది మంది వ్యక్తుల ఎంపికను ప్రతిబింబిస్తూ, స్కోడా ఆటో ఇండియా యొక్క కొత్త కాంపాక్ట్ ఎస్యువి ని కైలాక్ అని పిలుస్తారన్నారు. ఈ అద్భుతమైన కారు భవిష్యత్ డ్రైవర్‌లతో ఒక ప్రత్యేకమైన అనుబంధాన్ని కలిగి ఉంటుందన్నారు.నేమ్ యువర్ స్కోడా' క్యాంపెయిన్ లో పాల్గొన్నవారిలో ప్రధానంగా వినియోగదారుల్లో ఇది మా సంస్థ, ఇది మా కారు అనే భావాన్ని పెంపొందించడాన్ని మేం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 200,000 కంటే ఎక్కువ ఎంట్రీలతో ఫలితాలు అద్భుతంగా వచ్చాయనీ, ఇది భారతదేశంలో మా వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. అలాగే బ్రాండ్ స్కోడా పట్ల ప్రజలకు ఉన్న గొప్ప అనుబంధాన్ని ప్రదర్శిస్తుందనీ తెలిపారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు విజయవంతం చెయ్యాలి

## ఒంగోలు ఆర్డీఓ జీవి సుబ్బారెడ్డి



**ఒంగోలు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను విజయవంతం చెయ్యాలని ఒంగోలు ఆర్డీఓ జీవి సుబ్బా రెడ్డి కోరారు. ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిథులతో సమావేశం నిర్వహించారు. ఓటు లేని వారు, 2025 జనవరి ఒకటికి 18సంవత్సరాలు నిండిన వారు, ఒక ప్రాంతం నుండి మరోక ప్రాంతానికి మారిన వారు ఫాం 8, ఆధార్ అనుసంధానం వంటివి మంగళవారం నుండి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మృతి చెందిన ఓట్లను కూడ తొలగించాలని కోరారు. నూతన ఓట్లను కూడ నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. డీటీ కట్టా శ్రీదేవి, రాజకీయ పార్టీల ప్రతినిథులు వైఎస్సార్సీపీ ప్రతినిథి దామరాజు క్రాంతి కుమార్, కాంగ్రెస్ ప్రతినిథి రసూల్, బిజేపి ప్రతినిథి గుర్రం సత్యం, టిడిపి ప్రతినిథి స్వరూప్, సీపీఐ ప్రతినిథి చౌదరి, సీపీఎం ప్రతినిథి రమేష్, జనసేన ప్రతినిథి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో పయనిస్తున్న గుంటూరు

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు , ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు తూర్పు నియోజకవర్గం లో సంక్షేమం అభివృద్ధి ఒక దాటిపై న డుస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. 53 డివిజన్ శారదా కాలనీ 21వ లైన్ లో 25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొని కొబ్బరి కాయ కొట్టిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పులో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గడిలో పెట్టే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో గుంటూరు నగరం అభివృద్ధి నోచుకోలేదని అధికారం దేహంతో వైసీపీ నేతలు దోపిడీ లక్ష్యంగా పనిచేశారని గత ప్రభు త్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ముస్తఫా కుటుంబం నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఇప్పుడు మా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమం ఒకదాటిపై నడుస్తుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. రానున్న రోజుల్లో నగరంలో మరిన్ని అభివృద్ధి పనులకు పునాదులు వేయబోతున్నామని రాబోయే ఐదు సంవత్సరాల్లో గుంటూరు తూర్పు మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే గుంటూరు తూర్పును మొదటి స్థానంలో ఉంచుతామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పవరపు భారతి, మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్, వార్డ్ అధ్యక్షులు గుడిమెట్ల దయారత్నం, మహంకాళి నరసింహారావు, పఠాన్ బాజీ, బాబురావు, ఆనంద్,తదితర అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా పనిచేయ్యాలి

## జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా






**ఒంగోలు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో సాగు, ప్రకృతి వ్యవసాయ స్థితి గతులపై సమీక్ష నిర్వహణ ఒంగోలు సెంట్రల్ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కోరారు. ప్రకాశం భవన్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలిసి బుధవారం వ్యవసాయ శాఖపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సాగు, ప్రకృతి వ్యవసాయ స్థితిగతులను, జిల్లా వనరుల కేంద్రం (డిఆర్సి) ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ .... ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున క్షేత్ర స్థాయిలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ- పంట నమోదు, కౌలు రైతులకు సిసిఆర్సీకార్డులు పంపిణీ ఎలాంటి పొరపాట్లు లేకుండా వేగవంతం చెయ్యాలని కోరారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో రైతులకు సిబ్బంది అందిస్తున్న సేవలను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు స్పష్టం చేసారు.

ఇంటిగ్రేడెట్ అగ్రీ ల్యాబ్స్ ద్వారా అందుతున్న సేవల గురించి కూడ ఆరా తీసారు. వచ్చే ఐదేళ్ల లో జిల్లాలో వ్యవసాయ రంగం ఏ విధమైన అభివృద్ధి సాధించాలో మండలాల వారిగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని ఆదేశించారు. భూగర్భ జలాలను విచ్చల విడిగా వినియోగించకుండా రైతులకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. ప్రకృతి సేద్యం కూడ పెరిగేలా చూడాలని కోరారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఎపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు మెనేజర్ సుభాషిని, మార్కెటెడ్ డీఎం హరి క్రిష్ణ, డిఆర్సీ అధికారులు, జిల్లాలోని వ్యవసాయశాఖ ఏడీలు, ఎవోలు పాల్గొన్నారు.

# హెచ్ ఐ వి పై యువత అవగాహన పెంచుకోవాలి : డి ఆర్ పి స్వరూప్ కుమార్



**అద్దంకి ఆగస్టు21( ఆంధ్రపత్రిక ):** బుధవారం స్థానిక భవిష్య పాఠశాల నందు విద్యార్థులకుజిల్లా వైద్య ఆరోగ్య ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు మీకు తెలుసా ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీ.ఆర్.పి గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి పై యువత అవగాహన కలిగి ఉండాలి అన్నారు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన సమాచారాన్ని అందించారు రాష్ట్రంలో ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని మీకు తెలుసా అన్న నినాదంతో నాకో ఏపిశాక్స్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ చేపడుతోంది ఇందులో భాగంగా హెచ్.ఐ.వి ఎలా వస్తుంది ఎలా రాదు ఒక వేళ హెచ్.ఐ.వి పాజిటివ్ అయితే ఏ ఆర్ టి మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు ప్రజలు హెచ్ ఐవి గురించిన అవగాహన కలిగి ఉండాలని అలాగే మీరు మీ విద్యార్థి దశ నుంచే హెచ్.ఐ.వి గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చర్చించాలని తెలియజేశారు యువత చెడు సావాసం చెడు మధ్య మాల పట్ల అప్రమత్తంగా ఉండి హెచ్.ఐ.వి బారిన పడకుండా జీవితాన్ని కాపాడుకోవాలని బార్బర్ షాపులో ట్రిమింగ్ ద్వారా ట్యాటుల ద్వారా పచ్చ బొట్లు ద్వారా మాదక ద్రవ్యాల ద్వారా హెచ్.ఐ.వి వస్తుంది అని తెలియజేశారు స్థానిక లింక్ వర్కర్ అంజలి దేవి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని వారిని వివక్షతకు గురిచేయ కూడదని అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలియజేశారు కార్యక్రమం లో అద్దంకి లింక్ ఏ ఆర్ టి కౌన్సిలర్ రమేష్ లింక్ వర్కర్స్ అంజలి దేవి వెంకటేష్ భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు పాఠశాల బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది తరువాత వేలమూరిపాడు గ్రామం నందు హెచ్ఐవి మీద అవగాహన కల్పించడం జరిగింది అలాగే కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో ఏఎన్ఎం వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

# అన్న క్యాంటీన్లకు గుంటూరు నగర రేట్ పేయర్స్ అసోసియేషన్ రూ. 25 వేలు విరాళం



**గుంటూరు , ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** పేదవాని ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని, అందులో భాగంగా గుంటూరు నగర రేట్ పేయర్స్ అసోసియేషన్ విరాళం అందించడం అభినందనీయమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థలోని కమిషనర్ చాంబర్ లో కమిషనర్ కి రేట్ పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.25 వేల విరాళం చెక్ ని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు విరాళం ఇచ్చే ప్రతి రూపాయి ఎంతో మంది పేదవారి ఆకలి తీర్చేందుకు దోహద పడుతుందన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు తమ వంతుగా ముందుకు వచ్చి విరాళం అందించిన రేట్ పేయర్స్ అసోసియేషన్ కు నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నామన్నారు.

రేట్ పేయర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునః ప్రారం భించగానే తమ వంతుగా నగర కమిషనర్ స్పందించి జీతం నుండి విరాళం అందించారని, తన స్ఫూర్తితో తమ అసోసి యేషన్ నుండి కూడా రూ.25 వేలు విరాళం అందించా మన్నా రు. పేదల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు నగర రేట్ పేయర్స్ అసోసియేషన్ ఈసి మెంబర్ సదాశివరావు, ట్రెజరర్ సాయిరాం, సభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు.

# గత మూడేళ్లుగా బాల్య వివాహాలనిరోధం బేష్

## బాల్యవివాహాల నిర్మూలనపై సమీక్ష నిర్వహణ: జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా



**ఒంగోలు ఆగస్టు 21 ( ఆంధ్రపత్రిక):** గత మూడేళ్లలో జిల్లాలో బాల్య వివాహాల నిరోధించటంలో అధికారులు ఎంతో కీలక పాత్ర వహించారని వారి పనితీరును జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అన్నారు.

కలెక్టరేట్ లో ని సమావేశపు మంది రంలో బుధవారం బాల్య వివాహాల నివారణపై మహిళా సంక్షేమ శాఖ, ఎన్జీఓ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు అధికారులు పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలోని వెనకబడిన ప్రాంతాలు, షెడ్యూ ల్ ట్రైబల్ ఎరియాలలో ఇంకా బాల్య వివాహాలు జరుగు తున్నాయని అన్నారు.

అందుకు సంబంధించిన కుల, మత, లీగల్ బాల్య వివాహాల నిరోధక అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వ హించి బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను వివరించి నిలుపుదల చెయ్యాలని చెప్పారు. బాల్యవివాహాలను అడ్డుకోవటంలో ప్రజలు కూడ సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో ఐసీడీ ఎస్ పీడీ మాధురి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్, ఎస్ఎఆర్ఎస్ ప్రతినిధి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**ముండ్లమూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :**కూటమి ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మన దర్శి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు ముండ్లమూరు మండలం పోలవరం గ్రామంలో మండలం లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒకటి ప్రథమ చికిత్స కిట్లు ని పోలవరం గ్రామ మాజీ సర్పంచ్ మలపాటి మల్లికార్జున మనవడు అతర్య సూర్య గారు ఆధ్వర్యంలో లో బుధవారం పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యను ప్రోత్సహించే దూకే తల్లికి వందనం అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 చొప్పున ఇస్తున్నట్లు మన ప్రియతమ నాయకులు యువ నేత ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ప్రదాత ఐటీ శాఖ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ప్రతి తల్లిదండ్రుకి భరోసా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు ప్రజా ప్రభుత్వంలో 60 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళుతుందన్నారు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు ఉచిత ఇసుక పాలసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా నూతన పరిశ్రమల ఆవిష్కరణ మెగా డీఎస్సీ అమరావతి పోలవరం ప్రాజెక్టు పూర్తి మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా రహదారి వ్యవస్థ అభివృద్ధి అడుగులు వేస్తున్న అన్నారు అదేవిధంగా దర్శి నియోజకవర్గంలో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆమె వివరించారు దర్శి నియోజకవర్గ అభివృద్ధికి మన ప్రియతమ నాయకులు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతున్నామన్నారు పారిశ్రామిక అభివృద్ధి తాగునీరు సాగునీటికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజా ప్రభుత్వం లో ప్రజల అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు.

# విద్యార్థుల మోను, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి- పలు వసతి గృహాలను పాఠశాలలను ఆకస్మిక తనిఖీ**



**ఒంగోలు, ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** విద్యార్థులకు అందిస్తున్న మోను, భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు వహించి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి అన్నారు. చీమకుర్తి మండలంలోని ఎపీ అంబేడ్కర్ బాలిక గురుకుల పాఠశాలను, ప్రభుత్వ పాఠశాలను గాంధీ నగర్, నెహ్రూనగర్, అంబేడ్కర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాలను, సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహంలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గురుకుల పాఠశాలలో ఆహారాన్ని వృధా చేయటాన్ని, మంచినీటి ఇబ్బందులను, బాలికలలో రక్త హీనతకు గుర్తించారు. డీఎంహెచ్ కు ఫోన్ చేసి వైద్యశిబిరం నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల చీమకుర్తిలో మధ్యాహ్నభోజన పథకంలో పలు లోపాలు గుర్తించారు. కమిటీలను ఏర్పాటు చేసి నోటీస్ బోర్డులో పెట్టాలని, కోడిగ్రుడ్లను విద్యార్థులకు సక్రమంగా ఇవ్వాలని ఆదేశించారు.

అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులు లేకుండా అటెండెన్స్ వేస్తుండటం గుర్తించారు. బాలికల వసతి గృహంలో పాములు వస్తున్నట్లు బాలికలు చెప్పారు. గదులు శుభ్రంగా లేక పోవటం, ఒకే కోళాయి ఉండటం, మరుగుదొడ్లు సక్రమంగా లేక పోవటం, తాగుకు, వంటకు ఒకే నీరు ఉపయోగించటం వంటి లోపాలు గమనించారు. హాస్టల్ అధికారులు అందుబాటులో లేక పోవటంతో పాటు లోపాలను తక్షణం సరిదిద్దాలని జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి లక్ష్మా నాయక్ కు ఫోన్లో తెలిపారు. బాలల రక్షణ నిమిత్తం బాల సంరక్షణ విభాగం పనిచేస్తుందని బాలల హక్కులను తెలుసుకుని వినియోగించు కోవాలని కోరారు. సమస్యల వినతుల బాక్స్ సమస్యలు తెలిపాలని చెప్పారు. సమస్యలు ఏవైనా ఉంటే 1098కు కాల్చెయ్యాలని కోరారు.ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ రాఘవేంద్ర, ఎంఈఓ శివాజీ, డీవీసీ నరసింహారావు, బాలల సంక్షేమ కమిటి సభ్యులు నీలిమ, వంశీలత, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ బి రత్న ప్రసాద్, వీరాంజనేయులు, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంఎస్ కె. కోటేశ్వరి పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకొని అత్యున్నత స్థాయికి చేరాలి

## హెూప్ విన్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ షమ సుల్తాన




**గుంటూరు , ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి కెఎల్ యూనివర్సిటీలోని పీకాక్ హాలు నందు కెఎల్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ కెఎల్ ఐపీఎఫ్ సీ), కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 రెండు రోజుల జాతీయ స్థాయి లెవెల్ ఐపి ఉమెన్ బిజినెస్ సమ్మిట్-2024 కార్యక్రమాలు జరిగాయి. గెస్ట్ ఆఫ్ హానర్ గా హెూప్ విన్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ షమ సుల్తాన పాల్గొని మాట్లాడారు. అవకాశాలు అనేవి మన దగ్గరకు రావని, వాటిని మనమే సృష్టించుకోవాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న వ్యాపారమైన సరే దానిలో ఎంత ఫండింగ్ రాబట్టాలి అనే ఒక ప్రణాళిక ద్వారా ముం దుకు అడుగులు వేస్తే ఆ వ్యాపారం విజయవంతం అవుతుందని తెలిపారు. అలాగే ఒక సాధారణ హాస్పటల్ గా ప్రారంభమైన హెూప్ విన్ హాస్పిటల్ నేడు ప్రజాదరణ పొందిన విధానాన్ని గురించి తెలియజేశారు. అదేవిధంగా హాస్పటల్ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు పేషంట్ల ఆరోగ్యానికి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో రూ.10లకే ఓపి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. హెూప్ విన్ హాస్పిట ల్ ప్రారంభించిన ఈ మూడు సంవత్సరాల కాలంలో సుమారు 500 ప్లస్ ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైన పరీక్షలు చేసి మందులను కూడా ఉచితంగా అందజేసి నట్లు చెప్పారు. డబ్బే ప్రామాణికంగా కాకుండా సేవే పరమావధిగా భావించి చేసిన పలు సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా 100 ప్లస్ అవార్డులు తనను వరించినట్లు తెలిపారు. అదేవిధంగా మైక్రోస్మాల్ మినీ ఎంటర్ ప్రైజెస్ గురించి కూడా కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎంఈ మంత్రి కె. శ్రీనివాసరావు, అకడమిక్ స్టాఫ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. గోవర్ధిని, ప్రొఫెసర్ డాక్టర్ కె. రాఘవరావు, ఏపీ చాప్టర్ సిఓ డబ్లుఈ అధ్యక్షులు రాధిక గోపాలకృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు దర్శి అపర్ణ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు రెడ్డి, నారీ గళం ఆర్గనైజేషన్ ఫౌండర్, ఏపీ అండ్ టిఎన్ ఉమెన్ బార్బర్ రాధాదేవి, ఐసిఐ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ ఫైనాన్స్ వెల్త్ కోచ్ జువ్వా సునీత, ఎసిసి ఓవర్సీస్ డైరెక్టర్ సుమన్ బిందు అట్లూరి, చెల్లి బోయిన శ్రీదేవి, కేఎల్ యూనివర్సిటీ పీహెచ్ డీ స్కాలర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు ఎస్ఐగా మల్లిఖార్జున రావు బాధ్యతలు స్వీకరణ



**తాళ్లూరు , ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** తాళ్లూరు ఎస్ఐగా ఎస్ మల్లిఖార్జున రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరి రక్షణ కు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక శ్రర్ధ తీసుకుంటానని చెప్పారు. గ్రామాలలో ఎవైనా సమస్యలు ఉంటే నేరుగా తననే సంప్రదించాలని కోరారు. బాధ్యతలు స్వీకరిం చిన ఎస్ఐ కు పలువురు అభినందనలు చెప్పారు.

# రక్తదానం ఆవశ్యకతపై అవగాహన సదస్సు



**పొన్నూరు,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక ) :** రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో పిబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ టీం నేతృత్వంలో పిబిఎన్ కళాశాల నందు రక్తదానం, ప్రాణాపాయ పరిస్థితిలలో సి పి ఆర్ గురించి అవగాహన సదస్సు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమము నందు గుంటూరు రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణ రక్షణ కల్పించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులను అవగాహన కల్పించారు. రక్తదానం అన్ని దానాలకన్న గొప్పదని రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని చేయటం ద్వారా ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఊపిరాడని పరిస్థితులలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను ఏ విధంగా సిపిఆర్ చేయడం ద్వారా తిరిగి కోరుకునే విధంగా చేయవచ్చని దానిపై ప్రత్యక్షముగా చేసి అవగాహన కల్పించారు. తద్వారా విద్యార్థులు తమ చుట్టు ప్రక్కల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఏ విధంగా కాపాడవచ్చు అనే దానిపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ ,ఎన్ . బాలకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పిబిఎన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధనోపకరణాలను వినియోగించాలి

## ఎంఈఓ బి సుధాకర్



**అద్దంకి, ఆగస్టు 21(ఆంధ్రపత్రిక):** బుధ వారం స్థానిక మండల విద్యా శాఖ కార్యాల యంలో ఒక్క రోజు ఒరియంటేషన్ శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యా శాఖధికారి సుధాకర్ మాట్లాడుతూ తరగతి గదిలో ప్రతి ఉపాధ్యా యులు బోధన ఉపకరణాలను వినియోగిం చాలి అన్నారు నేటి నుండి కేటాయించిన ఉపాధ్యాయులు తరగతి బోధన పరిశీలన వారానికి రెండు చొప్పున నెలకు 8 పూర్తి చేసి యాప్ లో నమోదు చేయాలన్నారు.

మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయులు ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉంటే మాస్టర్ నైపుణ్యం గల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు ఉపాధ్యాయులు మల్లికార్జున రావు ధనలక్ష్మి సలహాలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖధికారి గంగాధరరావు 28 మంది బోధన పరిశీలకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అందరి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమైంది. సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశాన్ని ఏపీ బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది మన బాధ్యత అని.. లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత అందరి మీద ఉందన్నారు. పాశ్చాత్య ఆలోచన ధోరణికి స్వస్తి పలికేందుకు బీజేపీ ఆవిర్భావం అయ్యిందన్నారు. బీజేపీ ఆవిర్భావం నుంచి ఒక సిద్ధాంతంతో, కార్యకర్త బలంతో ముందుకు వెళ్తోందని చెప్పారు. 1984 లో పార్లమెంట్ సభల్లో ఇద్దరితో మొదలైన ప్రయాణం ప్రస్తుతం దేశ అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భారతీయ సంస్కృతి విధి విధానాలతో బీజేపీ పని చేస్తుందన్నారు. మోదీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సిద్ధాంతంతో ముందుకు వెళ్తోందన్నారు. ఈ సిద్ధాంతం అనేది మన లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఉంటుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో గెలవలేక పోయినా ఆయా రాష్ట్రాల అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కరోనా ఉన్న సమయంలో బీజేపీ కార్య కర్తలు ప్రజలకు దగ్గరగా ఉండి సేవని అందించారని గుర్తు చేశారు. కార్యకర్తలే బీజేపీకి బలమన్నారు. రాష్ట్రంలో 37 లక్షల వరకు సభ్యత్వం ఉన్నారన్నారు. మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అతి పెద్ద ఐదోవ ఆర్థిక శక్తిగా ఎది గిందని వెల్లడించారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేయగలుగుతున్నామన్నారు. మూడో ఆర్థిక శక్తిగా ఉంటే ఇంకా ఎక్కువగా పేదల కోసం పని చేస్తామని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు ఉత్తర్‌ప్రదేశ్ మాజీ మంత్రి ప్రయాగ్ రాజ్, ఎమ్మెల్యే సిద్దార్ధ నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి సభ్యత్వ ఇంచార్జి అరవింద్ మీనన్ , మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, సోము వీర్రాజు, బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సభ్యత్వ నమోదుపై క్యాడర్‌కు బీజేపీ కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు దిశా నిర్దేశర చేశారు. మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ చేస్తోంది. ఏపీలో బీజేపీ ఎమ్మెల్యేల గెలుపుతో సభ్యత్వ నమోదుపై బీజేపీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఐదు సంవత్సరాలలో ఏపీలో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేపట్టింది.

# విపరీతంగా పెరిగిన నేరాలు

(మొదటిపేజీ తరువాయి)

విపరీతంగా పెరిగాయని హెూం మంత్రి అనిత విమర్శించారు. మహిళా భద్రత సహా, వివిధ నేరాల్లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం సమీక్ష చేశారన్నారు.ప్రతి పోలీసు స్టేషన్ వద్ద 6 సీసీ కెమెరాలు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పిందని, అయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన నిధులు తక్షణం విడుదల చేయాలని సీఎం ఆదేశించారని చెప్పారు. నేర పరిశోధనలో కీలకమైన వేలి ముద్రల గుర్తింపు కోసం కూడా గత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోలేదని మండిపడ్డారు.ఏపీలో 15వేల సీసీ కెమెరాలు ఉన్నాయి కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎన్ని పనిచేస్తున్నాయన్నది తెలియని పరిస్థితి ఉందన్నారు. నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలు, మహిళా కళాశాలలు, మెడికల్ కళాశాలలు, బస్టాండు, రైల్వే స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారన్నారు. పోలీసులకు కొత్త వాహనాలు కొనుగోలుకు సీఎం నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. గంజాయి సాగు, రవాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని సీఎం సూచించారని, గంజాయి నియంత్రణకు రాష్ట్రవ్యాప్త ర్యాలీ నిర్వహిం చేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. యాంటినార్కోటిక్స్, టాస్క్‌ఫోర్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల సంఖ్య ఎక్కువగా పెరిగిందని, దీన్ని అరికట్టేలా ప్రతి జిల్లాలో సైబర్‌క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.

# నిబంధనల అమలులో విఫలం..!

**అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** హెల్మెట్ ధరించాలనే నిబంధన అమలులో ట్రాఫిక్ పోలీసులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మోటార్ వాహన చట్టం నిబంధనలు పాటించేలా ఆదేశించాలని కోరుతూ న్యాయవాది తాండవ యోగేశ్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.ఎలక్ట్రానిక్ విజిలెన్స్ ఉండాలని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. చాలా మంది వాహనదారులు హెల్మెట్ ధరించట్లేదని వ్యాఖ్యానించింది. నిబంధనలు అమలు చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారని మండిపడింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# అచ్యుతాపురం ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మంచి వైద్య సదుపాయాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాంబిల్లి మండలం అచ్యుతాపురం సెజ్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. సెజ్‌లోని ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మరణించారు. 50 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మధ్యాహ్నం భోజన సమయంలో ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు సమయంలో ఒక్కసారిగా భారీ భారీ శబ్దాలు రావడంతో గ్రామస్థులు భయాం దోళన చెందారు.

# ఎపిలో కొత్త పాస్ పుస్తకాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ చిహ్నంతో భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు వీలుగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందు కోసం 34 లక్షల పాస్ పుస్తకాలు అవసరమవుతాయని ప్రభుత్వం ఇండెంట్ పెట్టినట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వం జగన్ బొమ్మతో పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో విస్తీర్ణం, భూ యజమాని పేర్లతోపాటు పలు అంశాల్లో తప్పులు నమోదైనట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. దీంతో పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పులకు సంబంధించి సిసిఎల్ఎ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తూ తప్పులు ఎక్కడ దొర్లాయనే అంశాన్ని రెవెన్యూ సిబ్బంది నిశితంగా పరిశీలించే పనిలో నిమగమయ్యారు. ముఖ్యంగా అసైన్డ్, దేవాదాయ భూములు, భూ ఆక్రమణలు, రికార్డుల ట్యాంపరింగ్, వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్ల మార్పు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు ప్రజల నుంచి భారీగా రావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. రెవెన్యూ సిబ్బంది తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్ది కొత్త పాస్ పుస్తకాలను మంజూరు చేయకపోతే భవిష్యత్తులో భూ సమస్య ఇంకా తీవ్రమవుతుంది. వెబ్‌ల్యాండ్‌లో భూ యజమానుల పేర్లు తప్పుగా నమోదు చేయడం, విస్తీర్ణంలో తేడాలు పరిష్కరించలేదనే అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని కూటమి ప్రకటించింది. అందుకు అనుగుణంగా నూతనంగా ఆయా పాస్ పుస్తకాలను రద్దు చేసి వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ముద్రతో ఉన్న వాటిని పంపిణీ చేస్తామని ప్రకటించింది. గతంలో జగన్ బొమ్మతో పంపిణీ చేసిన పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులు భూ యజమానుల నుంచి వెనక్కి తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వైసిపి ప్రభుత్వం 22(ఎ) నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములు, అసైన్డ్ భూములు, ఇనామ్, షరతుల గల పట్టా భూములకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రాంతాల్లో మినహాయించినట్లు ప్రజా దర్బార్‌లో పెద్దయెత్తున ఫిర్యాదులు అందుతున్నాయి.

# సవాళ్లను అధిగమిస్తూ విజయం సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)



శాస్త్రం మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎపి ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ఆర్ఐ ఎన్ఎల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అతుల్ భట్ ఆర్ఐఎన్ఎల్ మరియు డైరెక్టర్లు మరియు ఇతర సీనియర్ అధికారులతో సంభాషించారు. విశాఖపట్నం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాలుకు సంబంధించిన వివిధ అంశాలను వీరు చర్చించారు. తర్వాత ప్లాంట్ సందర్శన సందర్భంగా మంత్రి ఈడీ వర్క్స్ బిల్డింగ్ మరియు బ్లాస్ట్ ఫర్నేస్-3లోని నమూనా గదిని సందర్శించి కార్మికులతో కాసేపు సంభా షించారు.సవాళ్లను అధిగమిస్తూ ప్లాంట్లను నిర్వహించడంలో ఆర్ఐఎన్ఎల్ కలెక్టివ్ చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే భవిష్యత్తులో వారందరూ విజయం సాధించాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటూ గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్యే మాదుగుల, సీనియర్ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 45 ఏళ్లలో తొలిసారి

(మొదటిపేజీ తరువాయి)

ఏళ్లలో భారత ప్రధాని పోలెండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 1979లో నాటి భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలెండ్ను సందర్శించారు. రెండు రోజులపాటు పోలెండ్లో పర్యటించనున్న మోదీ.. అక్కడ నుంచి ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఆగస్టు 23న ప్రత్యేక రైలులో సుమారు 10 గంటలు ప్రయాణించి కీవ్ చేరుకుంటారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో సమావేశమై తిరిగి మళ్లీ రైలు మార్గంలోనే పోలెండ్ చేరుకుంటారు. అనంతరం పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొస్తారు.తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన సంబంధాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజుల్లో మరింత శక్తివంతమైన బంధాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందని తాను విశ్వసిస్తున్నట్లు భారత్ నుంచి బయలుదేరే సమయంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం వేళ ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# గంజాయి,డ్రగ్స్‌ను తరిమేయండి

(మొదటిపేజీ తరువాయి)

సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలు సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరికరాల ఏఎంసీకి దిక్కులేదు....కాలం చెల్లిన వాహనాలుపోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధు లు విడుదలకు సీఎం అంగీ కారంఅనంతరం ముఖ్యమంత్రి మాట్లా డుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధుని కీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యా న్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని.....రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని...ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని......నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందిచకపోతే...తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సైబర్ క్రైం ను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని...అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని.... ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఏపి పోలీసు అకాడమీ, ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్, ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నీధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం అదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశించారు. వాహనాల ఫిట్ నెస్ విషయంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ విషయంలో వాహనదారులను వేధించినట్లు కాకుండా....ప్రజల రక్షణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయ్యేవారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులకు దిశానిర్దేశర చేశారు. విపత్తు నిర్వహణ శాఖనూ నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం విపత్తు నిర్వహణ సంస్థ కు తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25 శాతం నిధులు ఇవ్వక పోగా....కేంద్ర నుంచి వచ్చిన నిధులనూ డైవర్ట్ చేశారని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది ఒక రకంగా నేరం అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడే సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. నాటి తెలుగు దేశం హయాంలో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో కేంద్రానికి నివేదికలు ఇవ్వాలని...తద్వారా కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ప్రజలకు సాయం చెయ్యవచ్చని సీఎం అన్నారు.



# వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

(మొదటిపేజీ తరువాయి)

కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగుచూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి. దీంతో.. కేంద్రం హైలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది. ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు. వాటిలో ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢిల్లీలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు. అయితే... ఇప్పుడు మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఎంపాక్స్ ప్రమాదకరంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ క్రమంలో.. దేశంలో మళ్లీ ఎంపాక్స్ కేసులు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. అందుకే కేంద్రం అలర్ట్ అయ్యింది. వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని... వైరస్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఫోకస్ పెట్టింది. దేశంలో వైరస్ వ్యాపి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీని నమోదు చేయడం చాలా అవసరం. ముఖ్యంగా.. ఎంపాక్స్ కేసులు ఎక్కువగా ఉన్న దేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వాళ్లలో ఎవరికైనా ఎంపాక్స్ లక్షణాలు అంటే... జ్వరం, ఒంటిపై దద్దుర్లు వంటిని ఉన్నాయేమో టెస్ట్ చేయాలని. అందుకు.. ఎయిర్‌పోర్టుల్లో టెస్టింగ్ సెంటర్లు పెంచాలి. మంకీపాక్స్ సోకిన వాళ్లకు కనిపించే ముఖ్యమైన లక్ష్యం ఒంటిపై దద్దుర్లు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మనిషి బలహీనపడటం, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటివి ఉంటాయి. ఒంటిపై దద్దుర్లు పండుగా మారి... చీముతో నిండిన గాయంగా మారుతుంది. పుండ్ల మానిపోయి కొత్త చర్మం ఏర్పడే వరకు.. ఈ వ్యాధి ఇతరకు వ్యాపించే అవకాశం ఉంటుంది. కొంతమందిలో ఒంటిపై దద్దుర్లు ముందుగా కనిపిస్తే... మరికొందరిలో మరో లక్ష్యం బయటపడుతుంది. వ్యాధి సోకిన వారికి సన్నిహితంగా ఉంటే... వారిలో వారం రోజుల్లో వైరస్ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో 21 రోజుల్లో కూడా కనిపించవచ్చు. వ్యాధి లక్షణాలు ఉంటాయి.

# ఎమ్మెల్సీగా బొత్స ప్రమాణం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. దీంతో ఆయన ప్రతిపక్ష నేత పాత్రను పోషించనున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. మా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశం ఇచ్చారు. శాసనసభ, శాసన మండలిలో ప్రజల కోసం నిలబడతాం. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చెయ్యాలి. మేము ప్రజల గొంతుకగా సభలో వ్యవహరిస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినప్పుడు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపాం. రాష్ట్రంలో జరుగుతున్న దమనకాండను దేశానికి చాటి చెప్పాం తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాలి. కేసులు పెడుతున్నారు..పెట్టుకొనివ్వండి. ప్రభుత్వంలో వాళ్లే ఉన్నారు కదా. విచారణలు ఏం చేస్తారో వాళ్ళ ఇష్టం అని అన్నారు. శాసనసభ ప్రారంభమై ఎన్నాళ్లు అయ్యిందని.. ఇప్పటికి ఒక సభే అయ్యింద కదా అని అన్నారు. ఇంతలోనే ఎమ్మెల్యేలు రావడం లేదు అంటే ఎలా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసిందని.. వాటిని నెరవేర్చలనేది తమ అభిప్రాయమన్నారు. ఎవరి మీదో బురదజల్లాలనేది తమ అభిమతం కాదన్నారు. 75 రోజులు అయ్యింది వారు వచ్చి... వారికి టైము ఇవ్వాలిగా అని అన్నారు. విశాఖ రాజధాని అనేది వైసీపీ పార్టీ విధానమని.. ఈ క్షణం వరకూ దాన్ని కొనసాగిస్తామా? లేదా? అనేది పార్టీ చెబుతుందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు 11మందిలో 7 గురు ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడుతారు అన్న ప్రశ్నకు బొత్స సమాధానం దాటవేశారు. ఆ స్పెక్యూలేషన్‌కు తాను సమాధానం చెప్పలేను.. నాకు జోతిష్యం రాదని పేర్కొన్నారు. రెండు నెలల్లో కూటమి ప్రభుత్వం గురించి ఓ అభిప్రాయానికి ఎలా రాగలమని అన్నారు. పరిస్థితులు తెలిసే వాగ్దానం చేశారు కనుక నెరవేర్చాలి అనుకుంటున్నానన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం మన ఒక్క రాష్ట్రంలోనే ఉందా అని అన్నారు. ఢిల్లీకి రాష్ట్రంలోని శాంతిభద్రతలు దౌర్జన్యాలు దమనకాండలపై వెళ్లామని చెప్పుకొచ్చారు. 'కేసులు అధికారులపైనా, నాపైన పెడతారా అనేది నేను మాట్లాడను. తప్పు చేసిన వారికి శిక్షపడాల్సిందే. విద్యాశాఖలో చిక్కిలు, ట్యాబ్‌లు, సింగిల్ ఆర్డర్ జీవోల విషయంలో ఎంక్వైరీ వద్దంటే మానేస్తారా? చేయమంటే చేస్తారా? ఏదైనా చేసుకుంటే చేసుకోండి. తప్పుంటే శిక్షించండని అన్నారు. 'నాపై ఎంక్వైరీ వేస్తామంటే ఏమంటారు అని అడిగిన ప్రశ్నకు నేను వద్దంటాను... మానేస్తారా' అంటూ ఎదురు ప్రశ్న వేశారు బొత్స. పరిస్థితిలు ఎప్పుడు ఒకేలా ఉండవు అంటూ బొత్స వేదాంతం చెప్పుకొచ్చారు. అంతకు ముందు.. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బొత్స మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను జగన్ అభినందించారు. జగన్ ని కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు పలువురు ఉన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. కూటమి కుట్రలు చేసి అభ్యర్థిని నిలబెడదామని భావించినప్పటికీ.. వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ఉండడం.. ఆ పార్టీ అధినేత జగన్ దిశానిర్దేశరతో ఆ పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి బొత్సను గెలిపించుకున్నారు. మూడేళ్లపాటు బొత్స ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు.

# అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కి, స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం కాస్త తప్పింది. ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో చల్లపల్లి హారిక (24), పూడి మోహన్ (23), దుర్గా ప్రసాద్,చిన్నారావులు మృతి చెందగా మొత్తం 16 మంది మరణించారు. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రికి తరలించి, వారికి చికిత్సను అందిస్తున్నారు. వారిలో చంద్రశేఖర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక ఘటనా స్థలానికి చేరుకుంది. 15ఫైరిజన్లతో మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. మరో రియాక్టర్ పేలే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేయడంతో రెస్క్యూ ఆపరేషన్‌ను మొదలు పెట్టారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెనుప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రమాదం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో చుట్టూ పొగలు అల్లుకున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. వెంటనే ఘటన స్థలానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో రియాక్టర్ పేలి ప్రమాదం జరగడంతో పెనుముప్పు తప్పింది. లేదంటే ఇతర సమయాల్లో ఎక్కువ మంది కార్మికులు అక్కడే ఉండేవారని అంటున్నారు. ఎసెన్సియా కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై హోం మంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. అనకాపల్లి జిల్లా కలె క్టర్‌తో ఫోన్ లో మాట్లాడి.. ఫార్మా ప్రమాదంపై ఆరా తీశారు. క్షతగాత్రు లకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆళ్లకు

# గట్టి షాక్

**న్యూఢిల్లీ,ఆగస్టు 21 :** రాజకీయ కక్షలు తీర్చుకునేందుకు కోర్టులను వేదికగా చేసుకోవడంపై సుప్రీం ధర్మాసనం ఆగ్రమం వ్యక్తం చేసింది. తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీం కోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. ఓటుకు నోటు కేసులో వైకాపా నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలయ్యాయని, జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు.

# ఆర్‌బిఐ గవర్నర్‌కు ఉత్తమ ర్యాంక్

(మొదటిపేజీ తరువాయి)

గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి; ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు పూర్తి స్థాయిలో దక్కాలి

## జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా



**ఒంగోలు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు పూర్తి స్థాయిలో దక్కెలా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పి వి టిజి గిరిజనుల అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి జన్ మన్ యోజన' కార్యక్రమం సెప్టెంబర్ మొదటి వారం దేశ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నది. ఈ నేపథ్యంలో బుధవారం ఢిల్లీ నుంచి గిరిజన మంత్రిత్వ శాఖ అధికారులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుండి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు, ఐటిడీఏ ఏపీఓ సురేష్ బాబు, పలువురు అది కారులు వీడియో కాన్ఫిరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం ఆయా అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమీమ్ అన్సాలియా పీ.వి.టి జిల జీవన స్థితి గతులు మార్చేలా అయా పథకాలను వాస్తవ స్పూర్తితో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులకు పక్కా గృహాలు నిర్మించటంతో పాటు ఆయా ప్రాంతాలలో రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, వైద్య, విద్య,తాగు నీరు, విద్యుత్, టెలిఫోన్ నెట్ వర్క్ సదుపాయాలు మెరుగుపరచాల్సి ఉన్నందున ఆ దిశగా సమగ్రంగా నివేదిక రూపొందించాలని కోరారు. జిల్లాలో ఈ మెగా ఈవెంట్ ను దోర్నాలలో నిర్వహించాలని కలెక్టర్ ప్రాథమికంగా నిర్ణయించారు.

సమావేశంలో గిరిజన సంక్షేమాధికారి జగన్నాథ రావు, హౌసింగ్ పీడీ పేరయ్య, ఐసీడీఎస్ పీడీ మాధురి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలీ, డిఎంహెచ్ఓ సురేష్ కుమార్, డిప్యూటీ డీఈఓ సుబ్బారావు, బిఎస్ఎన్ఎల్, పంచాయితీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భజలాలను కాపాడుకోవటం ఉద్యమంలా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ఒంగోలు ,ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** భూగర్భ జల వనరులను కాపాడుకోవటం నీటి మట్టం పెంచటం ఒక ఉద్యమంలా చేపట్టా లని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పిలుపు నిచ్చారు. భూగర్భ జలాలు పొదుపుగా వినియోగించుకోవటం, వాన నీటిని వడిచి పట్టి స్థానికంగా భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవటం వంటి చర్యలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం కలెక్ట ర్ ప్రత్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ ఎ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ....నీటిని పొదుపు గా వినియోగించటంపై ప్రజలను చైతన్య పరచాలని ఆదేశిం చారు. చెక్ డ్యామ్ లు నిర్మాణం, పామ్ పాండ్స్, కందకాలు, ఇంకుడు గుంతల తవ్వకం , వాల్టా చట్టం పగడ్బందీగా అమలు చేయట ంపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయిందని, అధిక నీటి వినియోగం దీనికి కారణమని అధికారులు కలెక్టరు కు వివరించారు. అధికంగా భూగర్భ జలాలు వినియోగించ కుండా స్థానికంగా ఉన్న నీటి లభ్యత ఆధారంగానే పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేసారు. వ్యక్తి గతంగా, సామూహికంగా ఇంకుడు గుంతలు తవ్వుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పరంగానూ, స్థానిక అవసరాలకు తగినట్లుగా డ్వామా ఆధ్వర్యంలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని స్పష్టం చేసారు. ఈనెల 23న నిర్వహించే గ్రామ సభలలో ప్రజలతో చర్చించి స్థానిక అవసరాలకు తగినట్లుగా ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ పనులు చేపట్టటంతో భూగర్భ జల వనరులు, ఆర్ డబ్ల్యు ఎస్ ,ఎపీఎంఐపీ ,ఉద్యాన, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఆదిశగా ఆయా శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా శాఖల అధికారులు నీటి వనరుల ఉపయోగం గురించి, పొదుపు గురించి ప్రజలకు అవగాహహన కల్పించాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో భూ గర్భ జల వనరుల సంరక్షణ కార్యక్రమం ఉద్యమ స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో భూ గర్భ జల వనరుల అధికారి విద్యాసాగర్, డ్వామా పిడి అర్జున్ రావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఈ మర్ధన్ ఆలీ, డిఆర్ డిఏ పిడి వసుంధర, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపిచంద్, ఎపీఎంఐపీ పిడి పివి రమణ, ఇరిగేషన్ డిప్యూటి ఎస్ఈ ఎం రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బావ ప్రకటనకు భాష ఒక సాధన



**బాపట్ల,ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** భావ ప్రకటనకు భాష ఒక సాధనమని కవిత్వం ఇంకా గొప్ప సాధనమని ప్రజా కవి వైద్యవిద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం బాపట్ల జమేదార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రపంచ కవితా దినోత్సవ సభకు శ్రీనివాస్ అధ్యక్షతవహిం చారు. ఏదైనా ఒక విషయాన్ని మాటగా కన్నా కవిత్వంగా చెపితే మనసుకు హత్తుకు పోతుంది అన్నారు. చాలా కాలం గుర్తుం టుందని అన్నారు.కవిత్వానికి సంగీతం తొడయితే పాటగా మారి చెవులకు ఇంపుగా మనసుకు ఆనందాన్ని కలిగిస్తుందని వివరిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ 1999వ సంవత్సరం ప్యారిస్ లో యునెస్కో వారి 30వ సమావేశంలో ఆగస్టు 21వ తేదీని ప్రపంచ కవితా దినోత్సవం గా ప్రకటించారని అన్నారు. ఆనాడు ప్రపంచవ్యాప్తంగా కవిత్వం యొక్క ఔన్నత్యాన్ని గురించి సభలు సమావేశాలు ఏర్పాటు చేయటం కవులను సత్కరించటం వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలియ జేశారు. ఆదం షఫీ మాట్లాడుతూ కవిత్వం ప్రతి భాషలోనూ ఉందని కాలాను గుణంగా కవిత్వం తన రూపు రేఖలను మార్చుకుంటూ సామాన్య ప్రజలకు కూడా చేరువైందని అన్నారు .లిపి లేని భాషలలో కూడా కవిత్వం ఉందని ఆయా భాషలు మాట్లాడేవారు తమ ఉత్సవాలలో శుభకార్యాలలో వివిధ గీతాలు ఆలపిస్తూ ఉంటారని అది కూడా కవిత్వమేనని అన్నారు. కవిత్వం మానవ జీవితంలో ఒక ప్రధాన భాగం అని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూకే పురస్కారాలలో మెరిసిన వివిఐటి



**గుంటూరు ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** జేఎన్టీయూకే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్సిటీ నిర్వహించిన వేడుకలలో భాగంగా అనుబంధ కళాశాలలకు అందిచిన పురస్కారాలలో వివి ఐటి కళాశాలకు బెస్ట్ పర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్, సీనియర్ ప్రిన్సి పల్ అవార్డుతో పాటు ఉత్తమ అధ్యాపకులుగా అకడమిక్ డీన్ డా కె.గిరిబాబు, మెకానికల్ విభాగాధిపతి డా టి. శ్రీనివాసరావు పురస్కారాలు అందుకున్నారని ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలి పారు. కాకినాడలో నిర్వహించిన జేఎన్టీయూకే 17వ ఆవిర్భావ దినోత్సవ వేడులలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్చార్జ్ ఛైర్మన్ కె.రామ్మోహనరావు, జేఎన్టీయూకే ఇన్చార్జ్ వీసీ కె.వి.ఎస్.జి మురళీ కృష్ణ చేతులమీదుగా ప్రెస్సిపల్ డా వై. మల్లికార్జునరెడ్డి, అధ్యాపకులు గిరిబాబు, శ్రీనివాసరావు ఈ పురస్కారాలను అందుకున్నారని వివరించారు. అనతికాలంలో అన్నిరంగాలలో ప్రతిభ కనబరిచిం నదుకు గాను కళాశాలకు బెస్ట్ పర్ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్, సుధీర్ఘ కాలం ప్రిన్సిపల్ గా సేవలందిచినందుకుగాను సీనియర్ ప్రిన్సి పల్ అవార్డులతో పాటు ఉత్తమ అధ్యాపకులుగా గిరిబాబు, శ్రీనివాసరావు ఎంపికకావడంతో 4 అవార్డులను వివిఐటి అందుకుందని పేర్కొన్నారు. అనంతరం పురస్కారాలను పొందిన అధ్యాపకులను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సెక్రటరీ ఎస్. బదరీ ప్రసాద్, వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ అభినందించారు.

# రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ విధానం రద్దు చేయాలి

## చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియన్స్



**గుంటూరు ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** విరుద్ధమైన చట్టసభలు ఆమోదం పొందని ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అన్యాయమని చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియన్స్ పేర్కొనారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరిగిన భారత్ బంద్ లో భాగంగా గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ మరియు శంకర్ విలాస్, లాడ్జి సెంటర్ల మాల సంఘాల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన బంద్ లో పాల్గిన చిన్నం డేవిడ్ విలియమ్స్ మాట్లాడుతూ దళితుల భవిష్యత్తు కు పెను ప్రమాదం వర్గీకరణ ద్వారా రాబోతుందన్నారు. స్వతంత్ర రాజ్యాధికారం లోకి దళిత జాతులు రానీయకుండా శాశ్వతం గా శత్రువులు గా మర్చివేయడానికి మనువాద దోపిడీ కుల పాలకులు చేసిన సామాజిక కుట్రలు ఈ వర్గీకరణ వాదం అన్నారు. దీని వలన దళిత జాతులందరికి నష్టం జరుగుతుందన్నారు. వర్గీకరణ అంతం దళితుల పంతం గా తిరుగుబాటు చేయకపోతే బానిసత్వం తప్పదని డేవిడ్ విలియమ్స్ ప్రకటించారు. గతంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేసినప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల దళితులు పెద్ద ఎత్తున చేసిన పోరాటం కంటే రానున్న రోజుల్లో లక్షలాది మందితో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు మొదలవుతాయని ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ అంశంతో పాటు క్రిమిలేయర్ అనే అంశాలను పక్కన పెట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒకపక్క మతం పేరిట దాడులు, మరోపక్క దేశవ్యాప్తంగా కులం మతం పేరిట దాడులు హత్యలు హత్యాచారాలు జరుగుతుంటే ఎక్కడా స్పందించని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అంశంలో గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ అంశం రాష్ట్రాల వారీగా చేయటం కుదరదని మెజారిటీ పార్లమెంట్ సభ్యులు ఆమోదం తెలపాలని చెప్పినప్పటికీ తిరిగి అదే సుప్రీంకోర్టు ద్వారా మాల మాదిగలను విడగొడుతూ దళితులకు ఉన్న రిజర్వేషన్స్ ఎత్తివేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేయటం వారి కుల మతోన్మాదా అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జజ్జరి మనోజ్, తాడిగిరి రాజు, కాలే ఉదయరాజు, చింటూ, బండ్ల కాంతారావు, రాయపూడి మరిదాసు, విప్పర్ల భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

# సంతమాగులూరులో ప్రతిష్ట బందోబస్తు



**సంతమాగులూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** మండలంలో ని పుట్ట వారి పాలెం జంక్షన్ వద్ద ఎస్సై వెంకట్రావు వారి సిబ్బందితో బందో బస్తు నిర్వహించాడు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ వర్గీకరణ పోరాట సమితి భారత్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంద్ కారణంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. అనుమానితులను ప్రశ్నిస్తూ ముంద స్తు చర్యలు తీసుకుంటున్నారు అయితే బంద్ ప్రభావం విద్యా వ్యవస్థ పై ఎలాంటి ప్రభావం చూపలేదు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తాళ్లూరు ఎంపీపీ తాటికొండ



**ఒంగోలు ,ఆగస్టు 21( ఆంధ్రపత్రిక) :** జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాను తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు బుధ వారం పుష్పగుజ్జం అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. తాళ్లూ రు మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మిల సహకారంతో పాటు సమస్యల పరిష్కారానికి చేయూత ఇవ్వాలని కోరారు.

# బీమాబాయి గ్రామ సంఘం విఓఎ అవినీతిపై విచారణ





**కొరిశపాడు ఆగస్టు 21 ( ఆంధ్రపత్రిక ):** బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం కొరిశపాడు గ్రామంలోని బీమాబాయి గ్రామ సంఘం సహాయకురాలుగా పనిచేస్తున్న మద్దిరాల వీరకుమారి పై భీమబాయ్ గ్రామసంఘ సభ్యులు, స్థానిక ఎంపీటీసీ గ్రీవెన్స్ సెల్ లో విఓఏ అక్రమాలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా స్థాయి అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులను విచారించారు. ఈ విచారణ కు మొత్తం 17 గ్రూప్ ల సభ్యులు హాజరయ్యారు. ఈ విచారణలో గ్రూపు వారికి తీసుకున్న రుణాలను సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. ఋణం పొందిన సభ్యులు మేము రుణం తీసుకోలేదు మా పేరున గ్రూపులోని లీడర్లు తీసుకున్నారని. తెలియపరిచారు. కొంతమంది చెల్లించిన రుణ కిస్తీలను అప్పులకు జమ చేయకుండా రసీదులు ఇవ్వకుండా ఎదురు పుస్తకం పెట్టి అందులో వీఓఏ రాసినట్టు సభ్యులు తెలియపరిచారు. మరికొన్ని గ్రూపులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించకుండా ఉన్నవారికి మరల రుణాలు ఇచ్చి ఆ రుణాలను కూడా సక్రమంగా వసూలు చేయలేదని సభ్యులు అధికారులకు తెలియజేశారు. ప్రతినెల గ్రామ సంఘం సమావేశం పెట్టవలసిన ఉన్న ఒక్క నెల కూడా సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతినెలా స్వయం సహాయక సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి యొక్క లావాదేవీలను ఆన్లైన్లో నమోదు చేయాలని కానీ ఒక్క నెల కూడా సంఘాల సమావేశం ఏర్పాటు చేయలేదని సభ్యులు వాపోయారు. ఇప్పటివరకు వీఓఏ ఉన్న వీరకుమారి కి అధికారులు ఫోన్ చేయగా మాకు 15 రోజులు సమయం కావాలి అప్పుడు వచ్చి అన్ని లెక్కలు చెబుతానని తెలియపరిచారు గ్రామ సంఘం పుస్తకాలు కూడా అధికారులకు అప్పజెప్పలేదు. ప్రస్తుతం ఉన్న గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి ఎవరు హాజరు కాలేదు. ఉన్నతి రుణాలను దీర్ఘకాలంగా వసూలు చేయకుండా అయినవారికే రుణా లు ఇచ్చారని సంఘ సభ్యులు అధికారుల ముందు తమ గోడు వెళ్ళ పుచ్చుకున్నారు సభ్యులు సమస్యలను సుధర్గంగా ఆలకించిన అధికారులు గ్రూపు ల నుండి స్టేట్మెంట్లు నమోదు చేసుకుని జిల్లా అధికారులకు తెలియజేస్తామని తెలియపరిచారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీనిధి ఏజిఎమ్ నాగబాబు ఐబీ ఏపీఎం రమేష్ బాబు స్థానిక ఏపిఎం బి అనురాధ అద్దంకి నియోజకవర్గ లీగల్ కోఆర్డినేటర్ కె. విజయ్ భాస్కర్ సీసీ లు సాంబయ్య మస్తాన్ వలి చంద్ర గ్రూపు సభ్యులు లీడర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత



**బాపట్ల, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరి సుభానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతు గుంటూ రులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ సుభానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10 వేలు అందజేసి పరా మర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లా డుతూ పత్రికా విలేఖరిగా ఎందరు పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించిన సుభాని అనారోగ్యం బారిన పడటం బాధాకరమైన విషయం అన్నారు. తమ స్నేహితుల సహాయ సహకారాలతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలను వైద్య ఖర్చులకు అందించామని వివరి ంచారు. విలేఖరిగా చేస్తూ అనారోగ్య బారిన పడిన విషయం తెలుసు కున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివ నారా యణ, వివిధ రకాలుగా సుభాని వైద్య ఖర్చులకు నగదు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా రు. త్వరగా అనారోగ్య బారినపడిన సుభాని కోరుకుని ఇంటికి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి కార్య దర్శి బత్తుల సురేష్,ట్రేజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు భీమా కోటేశ్వరరావు, బొగ్గవరపు శివ, యాశం రాజ రమేష్,బుర్ర వసంత రావు, ఓటికుండల లక్ష్మణరావు,బుర్ల సురేష్, బండి శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య,విన్నకోట శ్రీనివాసరావు,తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం కోసమే భారత్ బంద్ మాల మహానాడు



**అద్దంకి ఆగస్టు21( ఆంధ్రపత్రిక):** మాల మహానాడు ప్రజా సంఘాలు దళిత సంఘాలు జేఏసీ ఆధ్వ ర్యంలో ఈరోజు భారత్ బంద్ అద్ద ంకిలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏస్సి ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం సుప్రీంకోర్టుకు ఏ న్యాయవ్యవస్థ కు లేదని అదేవిదంగా పార్లమెంట్ తీర్మానం లేకుండా ఆర్టికల్ 341 ను సవరించే అధికారం ఎవరికీ లేదు కాబట్టి ప్రధాని మోడీ వారి మనువాద వారసుడిలా ఈ దేశంలో దళితుల అనైఖ్యతకు ఆజ్యం పోశాడు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్న వర్గీకరణ కు మద్దతు ఇస్తున్న పార్టీలకు అదేవిదంగా వర్గీకరణ ప్రయత్నాలు చేస్తే ఎస్సి ఎస్టీ ల ఆగ్రహాన్ని చవి చూస్తారు అని అన్నారు.ఎస్సి ఎస్టీలు మరియు బీసీ సోదరులు ఆత్మగౌరవ పోరాటాలల్లో ముందుండాలి.రాజ్యాధికారం కు దూరం చేసే వర్గీకరణ వాదాన్ని వ్యతిరేకస్తూ అద్దంకిలో నిరసన ర్యాలీ భవాని సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదగా బంగ్లా రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు వ్యాపార సంస్థలను మూసి వేస్తూ నిరసన ర్యాలీని నిర్వ హించడం జరిగినది అనంతరం బంగ్లా రోడ్డు మెయిన్ బజార్ విద్యానగర్ లోని విద్యాసంస్థలను వివిధ బ్యాంకు లను వ్యాపార సంస్థలను మోయించి భరత్ బంద్ నిర్వహించడం జరిగింది.ఈ బంద్ ను విజయ వంతం చేసిన ప్రజాసంఘాల నాయకులకు మాల మహానాడు దళిత నాయకులకు విద్యా ర్థులకు భారత్ బంద్ కి సహకరించిన వివిధ సంస్థల యజమాన్యాలకు వివిధ సామాజిక వర్గాలకు ధన్య వాదములు ఈ కార్యక్రమంలో యర్ర మోతు నాగేశ్వరరావు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు రిటైర్డ్ ఆఫీసర్ ఎస్ బి ఐ కంకణాల శ్రీకృష్ణ పులి వికాస్ నల్లగుండ్ల శ్రీనివాసరావు నల్లమల రామాంజ నేయు లు ముంతా గురవయ్య చింత హరికృష్ణ ఎర్ర మోత నాగయ్య రావూరి సుందరబాబు ప్రసన్న కుమార్ (బన్ను )స్వర్ణవంశీకృష్ణ (సోనీ )జ్యోతి రోశయ్య సురేంద్ర నారాయణ బత్తుల చందు చంటి అశోక్ కోటేశ్వరరావు కలవకూరి భాను ప్రకాష్ అంకమ్మరావు హనుమంతరావు రాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్విజ్ పోటీలో కె.ఎల్.పి విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు,ఆగస్టు21( ఆంధ్రపత్రిక):** స్థానిక జె.కె.సి కళాశాల రోడ్డులోని డా కె.ఎల్.పి. పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్విజ్ పోటీలో జయకేతనం ఎగురవేశారు. గుంటూరు పట్టణంలోని భారతీయ విద్యాభవనంలో ఇన్టాక్ నేషనల్ హెరిటేజ్ క్విజ్ ఏర్పాటు చేశారు. అంశం భారతదేశం వారసత్వ సంస్కృతి, సంప్రదాయాలు, ఈ అంశంపై మొదట వ్రాత పరీక్ష నిర్వహించగా, 15 పాఠశ ాలలు పాల్గొన్నాయి. కె.ఎల్.పి పాఠశాల విద్యార్థుల టీమ్ ప్రిలిమినరీ పరీక్షలో గెలుపొంది తర్వాత ద్వితీయ, తృతీయ రౌండ్ ను అధిగమించి క్విజ్ లో ప్రథమ స్థానంలో నిలిచారని ఇన్టాక్ నేషనల్ హెరిటేజ్ క్విజ్వారు తెలియజేశారు. ఈ విద్యార్థులు పి.రిషి సాత్విక, జె. సాత్విక్ వర్మలను జ్ఞాపిక ప్రశంసా పత్రము, రూ.1000 నగదుతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరి కరస్పా ండెంట్ డా కె. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను వెలికితీసేందుకు ఒక పీరియడ్ కరిక్యులమ్లో క్విజ్ను జత చేసి విద్యార్థులకు అందిస్తున్నామని భారతీయులైన మనము విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలియాలనే ఉద్దేశంతో కథలు, పద్యాలు, పోటీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జి. రత్తయ్య మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే చిన్న తరగతుల నుండే క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహిస్తున్నామని దానివలన విద్యార్థులలో జ్ఞానాభివృద్ధి కలిగి భవిష్యత్తులో మంచి ఎదుగుదలకు దోహదపడుతుందని కరిక్యులమ్లో ఉచితంగా రకరకాల అంశాలపై క్విజ్ను నిర్వహించడం వల్లనే ఈ విజయం సాధ్యమైందని తెలియజేశారు. పాఠశాల వ్యవస్థాపకులు డా కె. బసవపున్నయ్య, నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డా రాయపాటి శ్రీనివాస్ పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డ కె. కృష్ణ ప్రసాద్, ఏ.ఓ వెంకట్రావు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

# సబ్ డివిజన్ సర్వే సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక చర్యలు



**గుంటూరు,ఆగస్టు21( ఆంధ్రపత్రిక):** నగరంలో ఖాళీ స్తలాలకు సంబంధించిన సర్వే సబ్ డివిజన్ సర్టిఫికెట్ల సమస్య శాశ్వత పరిష్కారం కొరకు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ గుం టూరు జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్ ఐ.ఎ.యస్, డిస్ట్రిక్ట్ రిజిస్టర్ డి. శైలజ, ఎడి. సర్వే వై.నాగశేఖర్ మరియు నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తో కలసి బుధవారం సాయంత్రం కమీషనర్ ఛాంబర్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో నగర పాలక సంస్థ మరియు విలీన గ్రామాలలో గత కొంత కాలంగా ఖాళీల స్తలాలకు సంబంధించిన సబ్ డివిజన్ సర్టిఫికెట్ల మంజూరు విషయంలో నగర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు క్షుణ్ణంగా సమీక్షించి చర్యలు తీసుకున్నారు. ఇకపై నగర పాలక సంస్థ పరిధిలో మరియు 10 విలీన గ్రామాల పరిధిలోని నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ కు సంబంధించిన టి.యస్ నెంబర్ మరియు డి నెంబర్ లకు సంబంధించిన ఖాళీ స్థలాలకు నగర పాలక సంస్థ సబ్ డివిజన్ సర్టిఫికెట్లు జారీ చేస్తుందని, యం.ఆర్.ఓ కార్యాలయం రెవిన్యూ విభాగం వారు గుంటూరు నగరంలో మరియు విలీన గ్రామలలోని డి నెంబర్ కలిగిన వ్యవసాయ భూములకు మాత్రం సబ్ డివిజన్ సర్టిఫికెట్లు జారీ చేయుటకు నిర్ణయించడమైనది. అలాగే తాహసీల్దార్ కార్యాలయం నుండి 22%ూ, 22జు% భూ వివరాలను నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు సేకరించాలన్నారు. ఖాళీ స్తలాల సర్వే కొరకు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శుల ద్వారా తనిఖీలు నిర్వహించి టౌన్ సర్వేయర్ అప్రూవల్ తో పట్టణ ప్రణాళిక అధికారులు సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్ని జిల్లా కలెక్టర్ వారి ఆమోదం అనంతరం సర్టిఫికెట్ల జారీ అమలులోకి వస్తుందన్నారు..నగర పాలక సంస్తలో ఖాళీగ ఉన్న సర్వేయర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎ.సి.పి అజయ్ కుమార్, టి.పి.యస్ రసూల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఉపయోగ పడే పనులను ఎంపిక చేయాలి

## వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు



**నందికొట్కూరు ,ఆగస్టు 21 ఆంధ్రపత్రిక:** నందికొట్కూర్, వ్యవసాయ కూలీలకు, రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి పకీరి సాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ కలిసి ఎంపీడీవో కార్యాలయంలోని,సూపర్డెంట్ నాగేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, వ్యవసాయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి , పకీరి సాహెబ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఈనెల 23 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల, 200 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి కూలీలకు ఈ పనులు గుర్తించాలని 38 రకాల పనులను ప్రభుత్వం గుర్తించింది, అందులో కొన్ని పనులు రైతు పొలాల్లో గులకరాళ్ల తొలగించడం, రైతుల బీడు భూముల్లో కంప చెట్లు బండ రాళ్లు తీసివేయడం, ఆర్టికల్చర్ లో ఉపాధి హామీ ద్వారా ఐదు ఎకరాల నిబంధనలను తొలగించి, పది ఎకరాల రైతులకు వర్తింపచేయాలన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్మశాన వాటికలో అభివృద్ధి చేయాలన్నారు, దళిత కాలనీలో సిసి రోడ్లు వెయ్యాలని, ఇళ్ల స్థలాలు ఇచ్చిన స్థలంలో అభివృద్ధి చేయాలని ,పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీని అమలు చేయాలని, తదితర డిమాండ్లను ఈనెల23వ తేదీన జరిగే గ్రామసభలో తీర్మానం చేయలన్నారు, ఈనెల 23 న జరిగే గ్రామసభ ను గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని గ్రామాలలో ఉన్న ప్రతి ఉపాధి కూలికి తెలియజేయలని వారు డిమాండ్ చేశారు, గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహించి గ్రామసభలు జరిపేమని అధికారులు ప్రకటనలు ఇస్తే సహించమని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కే వెంకటేశ్వర్లు, జయరాన్ని, సిఐటియు నాయకులు, సి నాగన్న, ఆంజనేయులు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు డి బాబు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కస్తూర్బా గాంధీ ఎస్ఓను సస్పెండ్ చేయాలి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి



**అట్లూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** కడప జిల్లా అట్లూరు మండలం కేంద్రంలోని ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులు కడుపు కొడుతున్న ఎస్ఓ ను సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. బుధవారం అట్లూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలలో 285 మంది విద్యార్థినిలు అక్కడ చదువుకుంటు

న్నారని వారికి ప్రభుత్వం అందించే మెనూ ఇంప్రూవ్మెంట్ చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ చాలీ చాలినటువంటి భోజనం పెడుతూ విద్యార్థులు కడుపుకుంటున్నారని అటువంటి ఎస్.ఓ ను విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు. గత మూడు రోజుల నుండి అన్ని పత్రికలలో శీర్షికలు వచ్చినప్పటికీ ఎటువంటి అధికారి కూడా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు విద్యార్థులు కడుపు కొడుతూ సంపాదినే ధ్యేయంగా వేలాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ దొంగ బిల్లులు చేసుకుంటూ దొంగ రికార్డులు రాసుకుంటూ పిల్లల కడుపు కొడుతూ డబ్బు సంపాదించుకుంటూ ఉంటుంటే అలాంటి అధికారిని సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ఆమెపైన చర్యలు తీసుకోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్కడున్నటు వంటి కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి ఎస్.ఓ పైన కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు వి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు-ఉజ్వాల భవిష్యత్తు ముద్దు

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : డివైఎఫ్ఐ



**బద్వేలు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటుపడదమని బద్వేలు అర్బన్ ఎస్ఐ రవికుమార్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ ముద్రించిన మాదకద్రవ్యాల నిర్మూలపై ముద్రించిన పోస్టర్స్ ను బద్వేల్ అర్బన్ ఎస్ఐ రవికుమార్ ఆవిష్కరించారు. బుధవారం స్థానిక అర్బన్ పోలీస్ ఆవరణంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ యువత మత్తు, మాదకద్రవ్యాల వంటి వాటి జోలికి వెళ్లవద్దని వాటికి దూరంగా వుండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వారన్నారు ఇప్పటికే జిల్లాలో గంజాయి మత్తు పదార్థాల వంటివాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపామని వారన్నారు.

యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా స్వమార్గంలో నడిచి మంచి భవిష్యత్ తో నడిచి డ్రగ్స్ రహిత జిల్లాగా నిర్మిద్దామని యువత డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలసి రావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ సంఘానికి నాయకత్వానికి అభినందనలు తెలుపు తున్నాను అని అన్నారు ఇటువంటి మత్తుపదార్థాల వంటివి వాడిన, అమ్మిన కఠిన శిక్షలు అమలు చేయ బడునని యువత తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, మత్తు మాయలో పడొద్దని కోరుతున్నామన్నారు. మరిన్ని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్య వంతం చేయాలని కోరుతున్నామని అన్నారు.

డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు ముడియం.చిన్ని మాట్లాడుతూ యువతను డ్రగ్స్, మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాల వైపు నుండి మంచి సన్మార్గం వైపు నడవడం కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వంటి వాటికి యువత అలవాటు పడి నిండు జీవితాన్ని భావితరాల యువత నాశనం చేసుకుంటున్నారు అన్నారు.

మరికొందరు యువకులు బెట్టింగ్ లకు అలవాటుపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బెట్టింగ్ యాప్ లకు యువకులు ధూరంగా ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా విద్యార్థులు కూడా గంజాయికి అలవాటు పడు తున్నారని గంజాయి కేసుల్లో విద్యార్థులు యువకులు అధికముగా ఉన్నారని వారు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం పాటుడదామని వారన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ నాయకులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్.కె ఆదిల్ ఎస్.కె. ఖలీల్ ఎస్.కె షబ్బీర్ మహిళా కోకన్వీనర్లు నాగలక్ష్మి నాగేశ్వరి ఎస్.కె ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ వితరణ



**గూడూరు,ఆగస్టు21(ఆంధ్రపత్రిక):** .గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన మహిళకు కుట్టు మిషన్ ను శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా ఎల్.ఎస్ ప్రాజెక్ట్ ఎం.డి వాసు వ్యవహరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ జీవనోపాధి కొరకు చేయూతను అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ప్రగతి రామ్మోహన్రావు, శ్రీనివాసులు, కె ఆర్ ఎం, రిటైర్డ్ ఎస్ఐ ప్రభాకర్, రామకృష్ణ , శివ కుమార్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గకరణ చేపట్టడం సరికాదు

## - గూడూరు మాల మహానాడు కన్వీనర్ చింతల చిరంజీవి



**గూడూరు,ఆగస్టు21(ఆంధ్రపత్రిక):** ఎస్సీ వర్గీకరణ చేయాలని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. దీన్ని నిరసిస్తూ బుధవారం భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని గడియారం స్థంభం వద్ద మాల మహానాడు అధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. అక్కడే ఏర్పాటై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గూడూరు మాల మహానాడు కన్వీనర్ చింతల చిరంజీవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టడం సరికాదన్నారు. మాలలు కలిసి మెలసి ఉండేవారని రాజకీయ స్వార్థం కోసం నాయకులు వర్గీకరణ చేపట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని విరమించు కోవాలని పేర్కొన్నారు. అనంతరం గోను శివ కుమార్ అరవ పార్వతయ్య లు మాట్లాడుతూ మాలలు మాదిగలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండే వారని , వర్గీకరణ పేరుతో విడగొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొను శివ కుమార్ , అరవ పార్వతయ్య, కె.ఆర్ దాసరి , హరి , బెంగుళూరు కార్తీక్ , ప్రశాంత్ , బి. ఎస్పి నాయకులు భాస్కర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాల పంపిణీ

## జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్...



**యాదమరి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని అర్హులైన రైతులందరికీ సబ్సిడీ పథకం ద్వారా డ్రిప్ పరికరాలు అందజేయనున్నట్లు, అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కాసిరాల గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సేవా కేంద్ర పరిధిలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించే పంటలను విధిగా వ్యవసాయ సహాయ సిబ్బంది ద్వారా ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని దాని ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టం సంభవించినప్పుడు ప్రభుత్వం ద్వారా బీమా పంట పెట్టుబడి రాయితీ పొందవచ్చని సూచించారు.

బిందు సేద్య పథకం ద్వారా ఐదు ఎకరాల భూమి కలిగిన రైతులకు 90 శాతం, పది ఎకరాల లోపు కలిగిన రైతులకు 70 శాతం, ఆపైన 50 శాతం రాయి తీతో కూడిన డ్రిప్పులు, స్ప్రింకర్లు దరఖాస్తు చేసుకొని పొంద వచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాల కులు ఉమా, మండల వ్యవసాయ అధికారి చరిత సచివాలయ సహాయ సిబ్బంది సాయి రెడ్డి రైతులు పాల్గొన్నారు .

# బందుకు సంఘీభావం తెలిపిన మాల మహానాడు

## - చౌడేపల్లిలో బంద్ పాక్షికం ప్రశాంతం





**చౌడేపల్లి,ఆగస్టు21(ఆంధ్రపత్రిక):** ఎస్సీ వర్గీకరణ రద్దు పరచాలని కోరుతూ దళిత సంఘాల జేఏసీ దేశవ్యాప్తంగా చేపట్టి న భారత్ బంద్ చౌడేపల్లిలో పాక్షికం ప్రశాంతంగా ముగిసింది. మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాల మహా నాడు నాయకులు ప్రసంగిస్తూ, మోదీ ప్రభావిత సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణ రద్దు పరచాలని కోరుతూ నినాదాలు చేశారు. ఎస్సీ, వర్గీకరణ జరిగితే కేవలం మాల లేకుండా రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను రూపుమాపే కుట్రను చేపడుతుందని అన్నారు.

ప్రజలందరూ వర్గీకరణ కుట్రను రద్దు పరిచేంత వరకు ముక్తకంఠంతో నినాదించాలన్నారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి తహసిల్దార్ హనుమంతు నాయక్, కు వినతి పత్రాన్ని అందించారు. దాదాపు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. పట్టణంలోని దుకాణాలన్ని యధావిధిగా కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యాక్షులు శివకుమార్, మాలమహా నాడు మండల అధ్యక్షులు కొత్తపల్లి మణి, ఉపాధక్షులు కూరపర్తి ఈశ్వర్, నాయనివారిపాళ్యం రెడ్డి ప్రసాద్, శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బత్తలాపురం విజయ్, జనరల్ సెక్రటరీ ఎల్లకు ంట్ల సురేష్, మండల యూత్ ప్రెసిడెంట్ ముకుంద, యూత్ వైస్ ప్రిసిడెంట్ ఎల్లకుంట్ల మణి, ప్రచార కార్యదర్శి గడ్డంవారిపల్లి రాజశేఖర్, అమిణిగుంట వేణుగోపాల్, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

# మహిళా డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి




**హిందూపురం, ఆగస్టు 21 ( ఆంధ్రపత్రిక ):** కలకత్తాలో మహిళ జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన దుండడు గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏహెచ్ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రైవేట్ కళాశాలల విద్యార్థినిలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సువర్ణ భారతి, బాలయేసు,ఎన్లైట్, సప్తగిరి డిగ్రీ కళాశాలల విద్యార్థినిలు ప్లే కార్డ్ లు చేతబోని నిరసన ర్యాలీ చేశారు.

మహిళా డాక్టర్ నీ హత్య చేసిన నిం దితులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ విద్యార్థినిలు చిన్న మార్కెట్ సర్కిల్ నుండి మెయిన్ బజార్,గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. దేవునితో సమానంగా ఉన్న డాక్టర్లను గౌరవించాల్సింది పోయి మానవ మృగాలుగా మారి మహిళ డాక్టర్ని అత్యాచారం చేసి అతి క్రూరంగా చంపడం శోచనీయమని విద్యార్థినిలు ఖండించారు.

ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షిస్తూ భవిష్యత్తులో ఇలాంటి వాటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థినిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఓ ఫౌండేషన్ హిందూపురం అధ్యక్షులు బాలకృష్ణ, ఫౌండేషన్ సభ్యులు బాలాజీ, మోహన్ సాయి, మహేష్ ,దినేష్ ,దేవరాజ్, రాజా, బాబా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు



**పోరుమామిళ్ల ,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** సుప్రీంకోర్టు తీర్పును పునసమీక్షించాలని కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ సేన రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలపడం జరిగినది. అన్నదమ్ములాగా ఉన్న మాల మాదిగల లను రాజకీయ కుట్రలో భాగంగా బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా కుట్రకు పాల్పడుతుంది అందుకు నిరసనగా భారత్ బంద్ సందర్భంగా బుధవారం పోరుమామిళ్ల సర్కిల్ నందు సుప్రీంకోర్టు తీర్పును వెంటనే పున సమీక్షించాలని దళితుల మనోభావాలు దెబ్బతినకుండా గౌరవ సుప్రీంకోర్టు వారు గ్రహించాలని తెలియజేస్తూ ఈరోజు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ముందు ముందు దీనిపైన భారీగా ఉద్యమాలు కార్యక్రమాలు ఉంటాయని తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు దళిత నాయకులు. ఎం.చెంద్రాయుడు కడుగు బాబు కె.విజయరాములు రిటైర్డ్ టీచర్ ఎం.రాజేష్ చాటకుండు సురేష్ పి.నాగరాజు జై.కిరణ్ ఏ.ప్రసాద్ సి.జయన్న మూర బాబు మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించిన సెంట్రల్ పరిశీలకులు



**బద్వేలు,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** మండలంలోని చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లినిక్ లో బుధవారం ఉదయం సెంట్రల్ పరిశీలకులు ఇంద్రయాని, నైటింగేల్ లు రికార్డులను పరిశీలించారు. క్లినిక్ విధులలో ఉన్న సిహెచ్ఓ భవాని,ఏఎన్ఎం గీత వైద్య సిబ్బంది బాలరాణి, రాజమ్మలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ రికార్డులు,టీబీ, లెప్రసీ రికార్డులను పరిశీలించారు రోగులకు చికిత్స,మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులు రోగులకు అందిస్తున్న చికిత్స విధానంసంతృప్తిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్,సి. హెచ్ఓ చంద్రావతి సూపర్వైజర్ వెంకటమ్మ, సిహెచ్ఓలు వీణ,హర్షిత,శుభలేక ప్రభావతి,సుస్మిత, శిరీష,జ్యోత్స్న ఏఎన్ఎం వాణి పాల్గొన్నారు.

# ఆర్ఎంపిలు ప్రాథమిక చికిత్సలు మాత్రమే చేయాలి



**యాదమరి ,ఆగస్టు 21 (ఆంధ్ర పత్రిక):** ఆర్ ఎం పీ లు నిబంధనలు మేరకు ప్రాథమిక చికిత్సలు నిర్వహించాలని అత్యవసర కేసులు ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణలు పేర్కొన్నారు. బుధవారం యాదమరి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో యాదమరిలో ఉన్న ఆర్ఎంపి వైద్యులతో వారు సమావేశం అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలాలు ప్రారంభమైన దృష్ట జ్వర బాధితులు ఎక్కువగా వస్తున్నారని వారికి మీరు ఎలాంటి సూది మందు గానీ చికిత్సలు గాని చేయరాదని సమీపంలోని యాదిమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని అలా లేని పక్షంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి గాని తరలించాలన్నారు. కేవలం ఆర్ఎంపీలు ఫస్ట్ ఎయిడ్ చికిత్సలు మాత్రమే చేయాలి తప్ప సూది మందు లు ఇవ్వడం గ్లూకోస్ పెట్టడం వంటివి చేయరాదన్నారు. ఆర్ఎంపి వైద్యులు వద్దకు చిన్నపిల్లలకు వైద్య చికిత్సల కోసం వస్తే ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫర్ చేయాలని సూచించారు.

# శ్రీ కృష్ణ శోభా యాత్రకు తరలిరండి



**గూడూరు,ఆగస్టు21(ఆంధ్రపత్రిక):** శ్రీ కృష్ణ జన్మాష్టమి నీ పురస్కరించుకొని ఈనెల 24 వతేదిన గూడూరు పట్టణంలో నిర్వహించే శోభా యాత్రకు తరలి రండి అని వి.హెచ్.పి సభ్యులు ఆర్.వి. రావు పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని కేశవ నిలయంలో శ్రీ కృష్ణ శోభా యాత్రకు సంబందించిన కరపత్రాలను గూడూరు విశ్వ హిందు పరిషత్ సభ్యులు అవిష్కా రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని డి. ఎన్. అర్ కమ్యూనిటీ హాల్ నందు కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో అన్ని పాఠశాల ల విద్యా ర్థులు పాల్గొంటారన్నారు. అనంతరం పట్టణ పుర వీధుల్లో శ్రీకృష్ణ శోభా యాత్రను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి మాల మురళి రెడ్డి , చిప్పల వెంకటరమణయ్య పట్టణ ప్రచార ప్రముఖ ప్రజేంద్రా రెడ్డి ,చెన్నూరు రాజగోపాల్ రెడ్డి ,సేవా ప్రముఖ వాకా రామయ్య, రావూరు రవిచంద్ర, శ్రీనివాసరావు, అర్చక ,పురోహిత్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు కోతలు లేని తూకాలు జరిగేలా చూడాలి

## రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత





**ఎమ్మిగనూరు. ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు కోతలు లేని తూకాలు కచ్చితంగా జరిగేలా చూడాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీలు భాగంగా యార్డులో పర్యటించి రైతులకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ పచ్చి వేరుశనగ పంటను ఆరబెట్టుకోవడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు ఆహార వైద్య సేవలు విశ్రాంతి భవనం సదుపాయాలు తాగునీటి మౌలిక వసతులు వందశాతం అమలు చేయాలన్నారు.

అసంపూర్తిగా మిగిలి పోయిన పనులను టెండర్లు పిలిచి పూర్తి చేయా ఓలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మార్కెటింగ్ శాఖ జేడి రామాం జనేయులు, డీడీ శ్రీకాంత్ రెడ్డి, ఏడీ సత్యనారాయణ, కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, డీఇ సుబ్బారెడ్డి ఉన్నారు.

# నగర అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్



**కడప ,ఆగష్టు 21 ( ఆంధ్రపత్రిక ) :** వై.ఓ. నందన్ మార్నింగ్ వాక్ లో భాగంగా శ్రీరామ్ నగర్, కాకర్ల సుబ్బారెడ్డి కాలనీ,ఎర్రముక్కపల్లి, గోశాల,అంగడి వీధి రిమ్స్ హాస్పిటల్ ప్రాంతాలని ఇంజ నీరిం గ్, టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలసి సందర్శించారు. కమిషనర్ శ్రీరామ్ నగర్ నందు రోడ్డు పై కాలువ నీరు నిలిచి ఉండటంపై వచ్చినటువంటి పిజిఆర్ ఎస్ కంప్లైంట్ పరిశీలించారు.శ్రీరామ్ నగర్ నుండి సబ్ జైల్ వరకు కచ్చా డ్రైన్ ఏర్పాటు కొరకు వెంటనే ప్రణా ళికలను సిద్ధం చేసి పనుల ను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు.సబ్ జైల్ ఆపోజిట్ రోడ్డు నందు ఉన్నటువంటి కల్వర్టు డి- సిల్టేషన్ పనులను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు.కాకర్ల సుబ్బారెడ్డి కాలనీ నందు ప్రజలకు నీటి సరఫరా అందించుటకు ఇంజనీరింగ్ బాగా అధికారులతో కలిసి పరిశీలించి నీటి సరఫరా కొరకు అవసరమగు పైప్ లైన్స్ నాకు సంబంధించి ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి పైప్ లైన్స్ ఏర్పాటు చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు.

# బంద్ ప్రశాంతం



**ఎమ్మిగనూరు, ఆగస్టు 21( ఆంధ్ర పత్రిక):** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు బుధ వారం బంద్ ను ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లు వర్గీకరణ చేయడం జరిగిందని, రాజకీయ ఎత్తుగడలతో అన్నదమ్ముల లాంటి ఎస్సీలను విభజించడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీయులు 59 ఉపకలాలను వారి స్వలాభం కోసం విభజించి పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్గీకరణ వ్యతిరేకం కోసం మాల మహానాడు నాయకులు ఐక్యంగా ఉండి ప్రాణాలు అర్పించడాని సిద్ధంగా ఉన్నామని ఎద్దేవా చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఉష మొహరం కమిషన్ ద్వారా తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ స్వలాభం కోసమే వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి వర్గీకర ణలను సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సిగ్గుచేటని ఇలాంటి తీర్పులు వల్ల ప్రజలు సుప్రీంకోర్టు మీద ఉన్న నమ్మకం పోతుందని సూచించారు. వర్గీకరణ వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో మళ్లీ పెద్ద ఎత్తున ఆందో ళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న, మాల మహానాడు నాయకులు మాల పంపయ్య, మాల రాజోలప్ప, ఎద్దుల చెన్నయ్య, మాల మధుబాబు, మాల. మురళీకృష్ణ, బుడుమెద్దుల రవిచంద్ర, మాల నరసప్ప, గడ్డం నాగేంద్ర, మాల సత్యనారాయణ, మాల జట్టప్ప, సలువాది.సురేంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోళ్ళాపురంలో నాగదేవత ఆలయానికి భూమి పూజ

## -ప్రత్యక్షమైన నాగ సర్పం





**హిందూపురం, ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక ) :** హిందూపురం రూరల్ పరిధిలోని గోళ్ళాపురం గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శివాలయం ఆవరణంలో శిథిలావస్థలో ఉన్న పురాతనమైన మండపాన్ని తొలగించి తిరిగి నూతన ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు సంకల్పించారు. బుధవారం భూమి పూజ చేస్తుండగా ఆకస్మతికంగా పొడవైన ఓగోధుమ రంగునాగు పా ము ప్రత్యక్షమైన సంఘటన వెలుగుచూసింది. ఈ సంద ర్భంగా అతి పురాతన మైన శివాలయ ముఖ ద్వారం కుడి ప్రక్కన రాతి స్తంభాల తో ఓ మండపం ఉన్నది. దా ని పక్కనే నాగులు పుట్ట ఆవి ర్భవించింది.

దాతల సహ కారంతో లక్షలాది రూపాయ లతో శివాలయ పునర్నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మించారు. ఇక ఆలయం ఆవరణంలో ఉన్న మండపాన్ని తొలగించి అక్కడ శివుని విగ్రహం ప్రతిష్టించాలని గ్రామస్తులు సంకల్పించారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణం కోసం బుధవారం గ్రామస్తుల సమక్షంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో పదుల సంఖ్యలో జనాలు, పండితులు ఉన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా పొడవైన గోధుమ రంగు నాగుపాము పూజ చేస్తున్న ప్రదేశంలో ప్రత్యక్షం కావ డంతో భక్తాదులు గ్రామస్తు లు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదంతా దైవసంకల్పమని భావించిన భక్తాదులు ప్రత్యక్షమైన నాగుపాముకి భక్తాదులు చేతుల జోడించి మ్రొక్కులు తీర్చుకున్నారు.

ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా నాగదేవత కొలువై ఉన్నారని తాము నిర్మించే ఆలయం నాగదేవత ఆలయంగా రూపకల్పన చేయాలని గ్రామస్తులు భావించారు. ఈ ఆలయ నిర్మాణానికి ముద్దిరెడ్డిపల్లికి చెందిన ఏసీ నాగరాజు విరివిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిలమత్తూరు కి చెందిన వాస్తు శిల్పి, ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కార్యదర్శి రంగధామప్ప, సర్పంచ్ దేవరాజ్, వైసీపీ సీనియర్ నాయకుడు తిప్పే రుద్రయ్య, మల్లప్ప, మాజీ జెడ్పిటిసి కేవెల్ ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్వరాజ్య సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఏపీ శివయ్య వెల్లడి



**ఐరాల, ఆగస్ట్ 21 (ఆంధ్ర పత్రిక):** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని జన సేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపి శివయ్య వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన 13,326 గ్రామ పంచాయతీలకు గ్రామ సభలు ఒకేసారి నిర్వహిస్తు న్నాం - అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో విలేకరులతో ఏపీ శివయ్య మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జరగనున్న గ్రామసభలలో జనసేన శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో జనసైనికులు, కూటమి నాయకులు, వీరమహిళలు అందరూ భాగస్తులై అధికారులకి, ప్రజలకి అండగా ఉండాలని ఏపీ శివయ్య కోరారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే మా అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఆయన కల నెరవేరడం మన అందరికీ సంతోషకరమైనదని శివయ్య తెలియజేశారు. అదేవిధంగా పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పారదర్శకత, నీతి, నిజాయితీ ఖచ్చితంగా ఉండాలని ఏపీ శివయ్య చెప్పారు. గ్రామంలో ప్రజల కోరికల మేరకు గ్రామ అభివృద్ధికి నాయకులు అందరూ సహకరించి మన పంచాయతీలని దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులకు ఎటువంటి సహకారం అయినా జనసైనికులు, వీర మహిళలు అందరు సహకరిస్తారని ఈ సందర్భంగా శివయ్య తెలిపారు.గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రక్షాళన మొదలుపెట్టిన ఘనత ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కే చెల్లిందని చెప్పారు. వైఎస్ఆర్సీపీ పార్టీ హయాంలో ఒక్క గ్రామసభ కూడా నిర్వహించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని శివయ్య దుయ్యబట్టారు. ఆగస్టు 23న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామసభలు ఏకకాలంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీపనులపై, రైతాంగానికి ఉపాధి హామీపథకం అమలు, వినియోగంపై చర్చలు నిర్వహించి ఆమోద ముద్రవేసి, పంచాయతీలకు పునర్వైభవం కూటమి ప్రభుత్వం తీసుకు రానున్నదని, పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలని పెద్దలు చెప్పిన మాట ఋజువు చేస్తామని, దీనికోసం జనసేన శ్రేణులు అందరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని శివయ్య వివరించారు.

# ఎగువ కురిసిన భారీ వర్షానికి హంద్రీ వరద ఉధృతిలో

# దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన జెసి బి. నవ్య





**దేవనకొండ , ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక ) :** ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి హంద్రీ వాగు వరద ఉధృతికి దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య బుధవారం మండలంలోని తెర్నేకల్లు, పొట్లపాడు గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో హంద్రీ వాగు పరివాహక ప్రాంతాల్లో రైతులు సాగుచేసిన పత్తి, ఉల్లి, మిరప, జొన్న, కంది తదిత పంట పొలాల్లోకి వరద నీరు ఏ మేరకు చేరి రైతులకు ఏమాత్రం పంట నష్టం వాటిలిందని అంచనా వేయుటకు సంబంధిత రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులతో పర్యటించారు. పంట నష్టం అంచనా వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హంద్రీ వాగు లో ముళ్ళ కంపలు, చెట్లు పెరగడంతో వరద ప్రవాహం సక్రమంగా ముందుకు పోవడం లేదని పంట పొలాల్లోకి వరద నీరు ప్రవహిస్తున్నట్లు తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద చెట్ల తొలగింపు చేపట్టేలా సంబంధిత అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, స్థానిక తహసిల్దార్ జయన్న, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ అధికారులు దాదావలి, ఆనంద్ కుమార్, రాముడు, జయ రాము, రంగన్న, యోగేంద్ర, సలీం పాల్గొన్నారు.

# హంద్రీ వాగు వరద వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## పంట నష్టపోయిన గ్రామాల్లో సిపిఎం పార్టీ బృందం పంటల పరిశీలన

## రైతులను ఆదుకోవాలని జెసికి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**దేవనకొండ , ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక ) :** ఆలూరు, పత్తికొండ నియోజకవర్గ లలో పై ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు హంద్రీ వాగు పొంగిపొర్లిన నేపథ్యంలో హంద్రీ వాగు కు ఇరువైపులా ఉన్నటు వంటి పంట పొలాలకు తీవ్ర నష్టం జరిగిందని హంద్రీ పరివాహక ప్రాంతంలో రైతులకు భారీగా నష్టం జరిగిందని నష్టపోయిన రైతన్నకి ఎకరాకు 50 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ హంద్రీ వాగు వరద వలన పొలాలలో దాదాపుగా అడుగు నుండి నాలుగు అడుగుల మేర నీటి ప్రవాహం ప్రవహించిందని ఈ ప్రవాహం వలన పంట పొలాలలో విపరీతంగా బురద, మేట పెట్టడం వలన పంటలు చాలా తీవ్రంగా దెబ్బతిన్నాయి ఇప్పటికీ కొన్ని పంటలలో నీరు నిలిచి ఉందని ఈ పంటలు కుళ్ళిపోయేటువంటి ప్రమాదం ఉందని పత్తి మొదటి కాపు బాగా వచ్చిందని కాయలు, పూత బాగా ఉందని ఆనందపడిన రైతుకు వరద నిరాశ మిగిల్చిందని పేర్కొన్నారు.

భారీగా పెట్టుబడులు పెట్టి ఆశాజనకంగా వ్యవసాయం చేసిన రైతులకు అనుకోని రీతిలో హంద్రీ వాగు ప్రవాహం తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టింది దాదాపుగా మద్దికేర మండలం బురుజుల గ్రామం నుండి తెర్నేకల్ వరకు దేవనకొండ మండలంలో వెలమకూరు, కుంకనూరు, పొట్లపాడు ,తెర్నేకల్ రెవిన్యూ పరిధిలో తీవ్ర పంట నష్టం జరిగింది రైతులు వేసుకున్న కంది, పత్తి ,ఉల్లి ,మిరప, వేరుశనగ, సజ్జ, జొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి ఈ నేపథ్యంలో దెబ్బతిన్న పంటను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం పెరుగుతున్న పెట్టుబడులతో అతివృష్టి అనావృష్టితో నిత్యం పంట నష్టాన్ని చవిచూస్తున్న రైతన్న నీ ఆదుకోవాలని ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బజారి మండల కమిటీ సభ్యులు మహబూబ్ బాషా యూసుఫ్ బాషా, ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, రవి ,బడే సాబ్ నాగేష్ ఆంజనేయులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు .

# తిరుమలకు విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రత టిటిడి ప్రథమ కర్తవ్యం

## హెూటల్ యజమానులకు ఫాస్టాక్ (ఎఫ్ఓఎస్ టిఏసి) శిక్షణ

## టీటీడీ అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి





**తిరుమల,ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక ) :** తిరుమలకు వచ్చే భక్తులకు సరసమైన ధరలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్య భద్రతే టిటిడి అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. టిటిడి ఇఓ జె. శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి ఆరోగ్య విభాగం, ఆహార భద్రత విభాగాలతో కలిసి తిరుమలలోని హెూటల్ల నిర్వాహకులకు, యజమానులకు తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ సత్సంగం హాల్లో బుధవారం నాడు జరిగిన శిక్షణా కార్యక్రమంలో అదనపు ఈవో ప్రసంగిస్తూ, అన్ని రకాల తినుబండారాలు ఫుడ్ సేఫ్టీ నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని అన్నారు.

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే వేలాది మంది భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం హెూటళ్ళను నిర్వహించాలన్నారు. హెూటల్ల లోపల పరిశుభ్రత, ఆహార పదార్థాలు నిల్వ చేయడం, వడ్డించడం వంటి విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలించి క్రమ బద్ధీకరించడం, తదితర విషయాలను నిశితంగా పరిశీలించాలని ఆయన హెూటల్ల వారికి చెప్పారు. తరువాత న్యూ ఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫైడ్ ట్రైనర్ శ్రీ సిహెచ్ ఆంజనేయులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఫుడ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టమ్లో అన్ని రెస్టారెంట్లు మరియు తినుబండారాలలో అనుసరి ంచాల్సిన పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య పద్ధతులు, ఆహారం చెడిపోవడం వల్ల కలిగే భౌతిక-రసాయన-జీవ ప్రమాదాలు, వృధా వంటి వాటి గురించి వివరించారు, నిబంధనలను ఉల్లం ఘిస్తే తీసుకునే చర్యలు వంటి అనేక అంశాలను తెలియజేశారు. టీటీడీ ఆరోగ్య శాఖ డిప్యూటీ ఇఓ ఆశాజ్యోతి మాట్లాడుతూ, ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి తిరుమలలో హెూటల్ల వ్యాపారులందరికీ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ రావు, తిరుపతి జిల్లా ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వరరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జగదీష్, తిరుమలలోని హెూటల్ల వ్యాపారులు, టిటిడి అన్నప్రసాదం సిబ్బంది పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల్లో పరిశుభ్రతకు నిలయం



**ఎమ్మిగనూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని శివారు ప్రాంతాల్లో అపరి శుభ్రతను తొలగించి పరిశుభ్రతకు నిలయంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని సోమప్ప సర్కిల్, సోగనూర్ రోడ్డు ఏరియా నందు మేజర్ డ్రైన్ పూడికతీత పనులు పరిశీలిం చడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ పట్టణంలో మురికి కాలువలు పేర్కొని నీరు నిల్వలు వలన దోమలు వృద్ధి చెంది దోమల కారణంగా ప్రజలు నానా వ్యాధులు గురి కాకుండా ముందస్తుగా మురికి కాలువల పూడిక తీత పనుల ను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ. మదన్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు బోనస్ పంపిణీ



**ముండ్లమూరు ,ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక):** రైతులకు బోనస్ ఇచ్చేది కృష్ణ మిల్క్ యూనియన్ ఒక్కటేనని ముండ్లమూరు మండలంలోని, ఈదర గ్రామంలో తేది 21.08.2024 న మాసంలకు, కృష్ణ మిల్క్ యూనియన్, విజయ డైరీ వారు గడిచిన నాలుగు నెలలు అనగా ఏప్రిల్ 2024 నుంచి జూలై 2024 వరకు నూటికి ఏడు శాతం చొప్పున అనగా 3 లక్షల రూపాయిలు ఈదర గ్రామంలో పాడిరైతులకు పంచినారు.కృష్ణ మిల్క్ యూనియన్ వారు సుమారుగా ఒక కోటి డబై లక్షల రూపాయలు బోనస్ నీ ప్రకాశం జిల్లా పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్, ప్రకాశం జిల్లా మేనేజర్ హెచ్చు. దిలీప్ కుమార్, సూపర్వైజర్ జి. సుబ్బారెడ్డి మరియు ఈదర సంఘం అధ్యక్షులు యరబోలుశ్రీకాంత్ రెడ్డీ పాలు పోశే పాడి రైతులు పాల్గొన్నారు.

# తాళ్లూరు ఎస్ఐగా మల్లిఖార్జున రావు బాధ్యతలు స్వీకరణ



**తాళ్లూరు , ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** తాళ్లూరు ఎస్ఐగా ఎస్ మల్లిఖార్జున రావు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు.

గ్రామాలలో ఎవైనా సమస్యలు ఉంటే నేరుగా తననే సంప్రదించాలని కోరారు.

బాధ్యతలు స్వీకరిం చిన ఎస్ఐ కు పలువురు అభినందనలు చెప్పారు.

# రక్తదానం ఆవశ్యకతపై అవగాహన సదస్సు



**పొన్నూరు,ఆగష్టు 21 (ఆంధ్రపత్రిక ) :** రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో పిబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ టీం నేతృత్వంలో పిబిఎన్ కళాశాల నందు రక్తదానం, ప్రాణాపాయ పరిస్థితిలలో సి పి ఆర్ గురించి అవగాహన సదస్సు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమము నందు గుంటూరు రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణ రక్షణ కల్పించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులను అవగాహన కల్పించారు. రక్తదానం అన్ని దానాలకన్న గొప్పదని రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని చేయటం ద్వారా ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఊపిరాడని పరిస్థితులలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను ఏ విధంగా సిపిఆర్ చేయడం ద్వారా తిరిగి కోరుకునే విధంగా చేయవచ్చని దానిపై ప్రత్యక్షముగా చేసి అవగాహన కల్పించారు. తద్వారా విద్యార్థులు తమ చుట్టు ప్రక్కల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఏ విధంగా కాపాడవచ్చు అనే దానిపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ ,ఎన్ . బాలకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పిబిఎన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధనోపకరణాలను వినియోగించాలి: ఎంఈఓ బి సుధాకర్



**అద్దంకి, ఆగష్టు 21(ఆంధ్రపత్రిక):** బుధ వారం స్థానిక మండల విద్యా శాఖ కార్యాల యంలో ఒక్కరోజు ఒరియంటేషన్ శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖధికారి సుధాకర్ మాట్లాడుతూ తరగతి గదిలో ప్రతి ఉపాధ్యా యులు బోధన ఉపకరణాలను వినియోగిం చాలి అన్నారు నేటి నుండి కేటాయించిన ఉపాధ్యాయులు తరగతి బోధన పరిశీలన వారా నికి రెండు చొప్పున నెలకు 8 పూర్తి చేసి యాప్ లో నమోదు చేయాలన్నారు.

మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయులు ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉంటే మాస్టర్ నైపుణ్యం గల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు ఉపాధ్యాయులు మల్లికార్జున రావు ధనలక్ష్మి సలహాలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖధికారి గంగాధరరావు 28 మంది బోధన పరిశీలకులు పాల్గొన్నారు.

# దర్జాగా కబ్జా...!

## కనుమరుగైపోయిన జ్ఞానంబ కండ్రిగ చెరువు

**అప్పట్లో ఆక్రమణలు తొలగింపు... నేడు కబ్జా**
**ప్రతిపాదనలకే పరిమితమైన టూరిస్ట్ బస్టాండ్**
**పాలకులు మారినా... తీరు మారని రెవెన్యూ అధికారులు ...**
**చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం**



**తొట్టంబేడు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి నియోజక వర్గం అపారమైన ఆర్థిక వనరులు కలిగిన నియోజకవర్గం. ఆదాయ వనరులకు కొదవలేదు. గత ప్రభుత్వ హయాంలో విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువు, మేత పోరంబోకు స్థలాలు భారీ స్థాయిలో కబ్జాకు గురయ్యాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలిరెవెన్యూ పరిధి లోని సర్వేనెంబర్ 210 లో జ్ఞానంబ కండ్రిగ గ్రామానికి చెందిన చెరువు బసవయ్య పాలెం పంచాయితీ పరిధిలో ఉంది. ఈ చెరువు కట్ట తో సహా కబ్జాకు గురైంది. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో చెరువు ఉండటంతో ఇక్కడ స్థలాలకు భారీ ఎత్తున డిమాండ్ ఉంది. చెరువు మధ్యలో ఆరు లైన్ లతో జాతీయ రహదారి నిర్మించ డంతో చెరువు పూర్తిగా కనుమరుగైపోయింది. సర్వీస్ రోడ్డు పక్కన సుమారు కోటి రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. ఈ భూమిపై కొందరి నేతల కళ్ళు పడ్డాయి. గతంలో కొందరు వ్యక్తులు చెరువు పోరంబోకు స్థలాన్ని కబ్జా చేసుకునేవారు. అప్పట్లో తొట్టంబేడు తాసిల్దారుగా విధులు నిర్వహించిన చంద్రమోహన్, అప్పటి డి. టి, ప్రస్తుత తాసిల్దార్ మధుసూదన్ రావు కూడా సందర్శించి ప్రభుత్వ స్థలమని నిర్ధారించారు. సాగు చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాత సర్వీస్ రోడ్డు పక్కనే ఈ స్థలం ఉండటంతో ఈ భూమికి మంచి డిమాండ్ పెరిగింది. అప్పటి మంత్రి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పట్టణానికి బైపాస్ రోడ్డు దగ్గరగా ఈ భూమి ఉండడంతో టూరిస్ట్ బస్టాండ్ ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని అప్పట్లో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. కానీ కార్యరూపం దాల్చలేదు. అప్పటి వైసీపీ నేతలు ఈ ప్రభుత్వ భూమి పై కన్నేసినప్పటికీ స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తుందేమో అని గుట్టు చప్పుడు కాకుండా ఉండిపోయారు. అప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా కాలువ పోరంబోకు సర్వేనెంబర్ 42 లో ఆక్రమించేశారు. అంతేకాకుండా చిలకా వారి కండ్రిగ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 78 లో, శివనాది పాలెం సర్వే నంబర్ లో ఉన్న రాజీవ్ నగర్ లోని కొంత భాగం కబ్జాకు గురి అయింది. గత వైసిపి ప్రభుత్వానికి రెవెన్యూ అధికారులు చక్కగా, లీగల్ గా సలహాలిస్తూ సహకరించారని విమర్శలు ఉన్నాయి. భావితరాలకు ఉపయోగపడాల్సిన కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి యదేచ్ఛగా కబ్జాదారులకు దోశ పెట్టారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 35 సంవత్సరాల పాటు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబం పరిపాలన కొనసాగించినప్పటికీ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుంటూనే వచ్చారు. పాలకులు మారిన రెవెన్యూ అధికారులు తీరు మాత్రం మారడం లేదని విమర్శ లెక్కమవుతున్నాయి. మాజీ మంత్రి దివంగత నేత గోపాలకృష్ణారెడ్డి తనయుడు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులపై దృష్టి సారించి భావితరాల అవసరాల కోసం కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఆక్రమణలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలపై తొట్టంబేడు తాసిల్దార్ మధుసూదన్ రావు ను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని తగు చర్యలు తీసుకుంటానని, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

## దేశంలో మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి




**ఎమ్మిగనూరు,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్య లను అరికట్టే సమగ్ర మహిళా చట్టాన్ని చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోవిందు. బి. రాముడు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బి. గోవర్ధనమ్మ టౌన్ కార్యదర్శి ఎస్. నాగ లక్ష్మి లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సోమప్ప సర్కిల్లో కలకత్తా లోని ఆర్ జి కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మేడికో పై జరిగిన అత్యాచారం హత్య ఘటనపై సిఐటియు. అంగన్వాడీ ఆశ వర్కర్లు. ఆటో యూనియన్లు. కార్యకర్తల ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి అధ్యక్షతన నిరసనలు వెల్లువెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి. గోవిందు , బి. రాముడు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బి. గోవర్ధనమ్మ, టౌన్ కార్యదర్శి ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ దేశంలో పసిపిల్లలు మొదలుకొని పండు వృద్ధుల వరకు మహిళలపై రోజురోజుకీ అత్యాచారాలు హత్యలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. కోల్కతాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికో పై జరిగిన అత్యాచారం, హత్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ రాష్ట్ర హోం శాఖ మరియు ఆరోగ్య శాఖ నిర్వహిస్తూ ఒక మహిళ డాక్టర్ పై అత్యాచారం జరిగి హత్య చేసిన నిందితులకు సహకరించటం సహించరాన్ని నేరమని ఆమె తక్షణమే సీఎం పదవికి రాజీనామా చేయాల న్నారు. ఆసుపత్రి యజమాన్యానికి పశ్చిమబెంగాల్ పోలీస్ డిపార్ట్మెం ట్ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడాన్ని గుర్తు చేశారు. ఈ కేసు దర్యాప్తును సిబిఐ కి అప్పగించాలని సుప్రీం కోర్టు ఆదేశించిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు నివేదికను సిబిఐ అందజేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని దీనికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు.ఘటనకు సంబంధించి అత్యాచారం, హత్య చేసిన నిందితులకు వెంటనే కఠిన శిక్షలు విధించాలని కోరారు. కోల్కతా ఘటన మరవకముందే మరలా యూపీలో మరో సంఘటన జరగటం దేశంలోని శాంతిభద్రతల పై ప్రజలకు నమ్మకం పోతుందని తెలిపారు. మహిళ రక్షణ కొరకు ప్రత్యేక కఠినమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు."ఏ దేశంలో అయితే మహిళ అర్థరాత్రి స్వేచ్ఛగా తిరగగలుగుతుందో ఆ దేశ ప్రజాస్వామ్యం నిలకడగా దేశ అభివృద్ధికి తోడ్పడుతుందని"మహాత్మా గాంధీ చెప్పిన నినాదం నేడు పాలకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడుతున్నారని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోల్కత్తా ఘటన పై స్పందించాలని కోరారు.
కోల్కతాలో జరిగిన ఘటన దేశంలో అన్ని వర్గాల ప్రజలను పోరాట మార్గంలో నడిపించిందని ఇప్పటికైనా బాధ్యులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. దేశంలో మహిళలకు రక్షణ కల్పించినప్పుడే భారతదేశం వికసి త్ భారత్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు నీరజ, మహేశ్వరి, వరలక్ష్మి, చిట్టెమ్మ, లక్ష్మీదేవి, శశికళ, లతా రాణి, షమీం, గ్రేస్ అమ్మ, మేరీ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు శారద, విశాలాక్షి, శివలీల, రాధా, హాజీబీ, మహేశ్వరి, ఏఐకేఎస్ నాయకులు అబ్దుల్లా, సిఐటియు నాయకులు రమేష్, అహ్మద్, రాజు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు అభివృద్ధి కుటమి ప్రభుత్వం తోనే సాధ్యం

### చంద్రన్న ప్రభుత్వం స్థానిక సంస్థలకు 1452 కోట్లు నిధులు కేటాయింపు

**తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు**



**తొట్టంబేడు, ఆగస్టు 21 (ఆంధ్ర పత్రిక):** స్థానిక సంస్థల అభి వృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంపై తొట్టంబేడు మం డల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు అనందం వ్యక్తం చేసారు. బుధవారం నాడు విలేకరులు సమావేశం లో గాలి మురళి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల నిధులు ఎనిమిది వేల కోట్ల రూపాయలు దారి మళ్లించి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమా నించిందని ఆవేదన వ్యక్తం చేశారు.
అయితే రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే స్థానిక సంస్థలను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా పద్నాలుగు వందల కోట్ల రూపాయలు కేటాయించడం చాల అనందకరం అని అన్నారు. గత ప్రభు త్వాధినేత జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పరిపాలనకు తేడాను రాష్ట్ర ప్రజలంతా చుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల బలపరుస్తూ చేస్తూన్న అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభు త్వాన్ని అభినందిస్తూ తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలు తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.
అదేవిధంగా 19వ తేదీన శ్రీ సిటీలో పలు పరిశ్రమలకు ప్రారం భోత్సవం చేసి కొత్తగా ఒప్పందాలను కుదుర్చుకొని పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలను కల్పిస్తూ చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం ముందుకు పోతోందని అన్నారు. అలాగే తొట్టంబేడు మండల ంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సహకా రంతో ప్రభుత్వం ద్వారా జరగాల్సిన అభివృద్ధి ఇతర కార్యక్రమాల గ్రామాలలో కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు.

## సభ్యత్వ జిల్లా సహాయకులుగా తొగుట నర్సింహులు



**ఎమ్మిగనూరు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా సహాయకులుగా తొగట నర్సింహులును బిజెపి రాష్ట్ర కమిటీ నియమించారు.
బుధ వారం విజయవాడలో బిజెపి రాష్ట్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురం ధేశ్వరి, కేంద్ర మంత్రివర్యులు శ్రీ శ్రీనివాస వర్మ. రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ మధుకర్ జీ ఈ కార్యక్రమానికి హాజర య్యారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహ న కల్పించారు.
ఈ సందర్భంగా తొగుట నర్సింహులు మాట్లాడుతూ నన్ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందీశ్వరి. రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ. జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## మెగాస్టార్ చిరంజీవికి స్వాగతం పలికిన

### శ్రీకాళహస్తి జనసేన ముఖ్య నాయకులు, చిరంజీవి యువత



**శ్రీకాళహస్తి ,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీవారి దర్శనానికి బుధవారం విచ్చేసిన మెగాస్టార్ చిరంజీవికి జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి , శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, శ్రీకాళహస్తి నియోజకవర్గ మెగా ఫ్యాన్స్ ఇంచార్జ్ మాధవ మహేష్ తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి జనసేన పార్టీ కి సేవ చేస్తున్నందుకు కొట్టేసాయి, దండి రాఘవయ్య , మాధవ, మహేష్ లును అభినందించడం జరిగింది.

## పరిగి మండల ఎస్ఐగా రంగడు యాదవ్



**హిందూపురం, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** పరిగి మండలం ఎస్ ఐగా రంగడు యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రంగడు యాదవ్ పరిగి పోలీస్ స్టేషన్కు వచ్చారు. బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్లో ఆయ న బాధ్యతలు స్వీకరి ంచారు. ఎస్ఐ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతం నుంచి అక్రమంగా మద్యం, గంజాయి లాంటివి సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పరిగి మండల ప్రజల మన్ననలను పొందేలా పరిగి మండల ప్రజల కు సేవలు అందిస్తానంటూ ఎస్ఐ రంగడు తెలిపారు.

## విగ్రహం ధ్వంసమైనా పట్టించుకోరా...?



**శ్రీకాళహస్తి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అనేందుకు అనేక ఉదాహరణలున్నాయి. త్రినేత్ర అతిథి గృహం ముందు వివిధ రకాల విగ్రహాలను సిమెంటుతో నిర్మాణం చేశారు. నెల రోజుల క్రితం ఒక నంది విగ్రహానికి పగుళ్ల వచ్చాయి. ఈ అతిథి గృహానికి ఎదురుగా ఆలయ పరిపాలన కార్యాలయం ఉంది. అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతిరోజు పగిలి పోయిన నంది విగ్రహాన్ని చూస్తూనే ఉన్నారు. అయితే కనీసం తొలగించే చొరవ కూడా తీసుకోవడం లేదు. ప్రతిరోజు ప్రముఖులు వచ్చి వెళ్లే మార్గంలో ఉన్న ఈ విగ్రహాన్ని తొలగించడంతో పాటు కొత్త విగ్రహాన్ని నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. ఇఓ ఎస్వీఎసెన్ మూర్తి దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవలసి ఉంది.



**ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ పాలసముద్రం మండలంలో భారత్ బంద్ ను నిర్వహించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను చేపట్టకూడదు. రాజకీయ లబ్ధి కోసం ఎస్సీల మధ్య చిచ్చు తగదని దళిత నాయకులు ధర్నా చేపట్టడం జరిగింది.**

## ఉచిత ఇసుక విషయమై ఎమ్మెల్యేను కలిసిన భవన నిర్మాణ సంఘ నాయకులు



**గూడూరు, ఆగస్టు21( ఆంధ్రపత్రిక):** గూడూరు డివిజన్ పరిధిలో ఉచిత ఇసుక విషయంలో భవన నిర్మాణ సంఘ నాయకులు, కార్మికులు, గ్రీవెన్స్ డే రోజు గూడూరు ఆర్డీవో ని, అదేవిధంగా మరొకదపా ఎమ్మార్వో కలవడం జరిగింది. ఉచిత ఇసుక విషయమై వారు పొంతన లేని సమాధానాలు తో దాటవేస్తుండడంతో, బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నీ భవన నిర్మాణ సంఘ నాయకులు సి.ఐ.టి.యు, ప్రజా సంఘాల నాయకులు కలిశారు.
భవన నిర్మాణ సంఘంలో వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికులు ఇసుక కొరతతో పనులు లేక నానా ఇబ్బందులు పడుతూ వారి కుటుంబాలు పస్తువులు ఉంటున్నారని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని ఉచిత ఇసుక విషయంపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లా అధికారులతో మాట్లాడి తొందర్లో ఉచిత ఇసుక ఏర్పాట్లు చేయగలమని, కార్మిక సోదరులకు ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘ నాయకులు అధ్యక్ష,కార్యదర్శులు, రఫీ, సేలం సేకరాచారి, జిలాని బాయ్, అబ్దుల్లా, భవన నిర్మాణ వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య, గూడూ రు శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన దారి సమస్య పరిష్కారం



**బంగారుపాళ్యం,ఆగస్టు21( ఆంధ్రపత్రిక):** పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీలోని ముద్దుబంగారు కాలనీకి 2007 లో దారి కల్పించి ముద్దు నగర్ కాలనీ ఏర్పాటు చేసినారు.సుమారు 700 గృహములు ఉన్న కాలని ఈ దారి వెంబడి వెళ్ళాల్సింది.దారిని 2020 సంవత్సరం కొంత మంది ఆక్రమించుకొని మూసివేశారు.కాలనీ వాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు,అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కరించలేదు.మరి ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే ఎంపీ, ఎమ్మెల్యేల చొరవతో ఎన్. పి జయప్రకాష్ నాయుడు, సహకారంతో తగ్గువారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథ నాయుడు, మాజీ సింగల్ విండో చైర్మన్, హేమచంద్ర నాయుడు మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎంఆర్వో, సర్వేయర్,వీఆర్వో లు వచ్చి దారి సర్వే చేసి జేసిబి సాయంతో దారిలో ఉన్న ఆక్రమణలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో తగువారిపల్లి టీడీపీ యువ నాయకులు షబీర్, సోము, మహేష్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త పరిగి వేణుగోపాలరావు బిజెపిలో చేరిక



**హిందూపురం, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి సమక్షంలో ప్రముఖ వ్యాపార వేత్త, అడ్వొకేట్, సామాజిక వేత్త, దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల్ బిజెపిలోకి చేరారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు జి యం శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీరు చేసిన సేవాకార్యక్రమాలు బాగున్నాయ%అఱ% పార్టీలో కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, రాబోయే సెప్టెంబర్ 1వ తేదీ నుండి జరిగే పార్టీ సభ్యత్వాలలో చురుకుగా పాల్గొని పెద్ద ఎత్తున పార్టీ లో సభ్యులను చేర్పించాలని రాష్ట్ర అధ్యక్షురాలు కోరారు. అదేవిధంగా రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ, కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని భవిష్యత్ లో పార్టీ బలోపేతానికి తన శక్తికి మించి పనిచేస్తానని జరగబోయే పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో,పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎమ్ రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ, కదిరి మాజీ శాసన సభ్యులు పార్థసారథి, సత్యసాయి జిల్లా ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి , తలుపుల గంగాధర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్డు లేక... జాతీయ రహదారి దాటలేక..

## విద్యార్థుల అవస్థలు



**తొట్టంబేడు, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ సమీపంలో గల నాయుడుపేట-పూతలపట్టు ఆరు లైన్ల జాతీయ రహదారి పనులు మెగా కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సర్వీస్ రోడ్లు పూర్తి చేయకుండా మెయిన్ రోడ్లు ఏర్పాటుచేసి వాహనాలు మళ్లించడంతో సర్వీస్ రోడ్డు లేక.. మెయిన్ రోడ్డు దాటలేక విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. పెద్ద కన్నలి పంచాయతీలో మెయిన్ రోడ్డు అవతల ఉన్న ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలకు వెళ్ళవలసిన కొత్త కన్నలి కాలనీ, ఎస్టీ కాలనీకి చెందిన విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.
జాతీయ రహదారిపై అతివేగంగా వస్తున్న వాహనాలను అధిగమించి రోడ్డు దాటలేక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని వెంటబెట్టుకుని రోడ్డు దాటించి పాఠశాలలకు పంపుతున్నారు. సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేస్తే ఈ ఇబ్బందులు ఉండవని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా మెగా కంపెనీ యాజమాన్యం స్పందించి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కన్నయ్యనాయుడుని సన్మానించిన సీఎం చంద్రబాబు





**అమరావతి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు, రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు. వెలగపూడి సచివాలయంలో కన్నయ్య నాయుడుకి శాలువా కప్పి జ్ఞాపిక అందించి అభినందించారు. వరద పోటుతో ఇటీవల తుంగభద్ర జలాశయ 19వ గేటు కొట్టుకపోయింది. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించేందుకు కన్నయ్య నాయుడికి ఫోన్ చేసి అక్కడకు వెళ్లాలని కోరారు. పరిస్థితిని గాడిన పెట్టేందుకు ఎంతో శ్రమించిన కన్నయ్య నాయుడు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న సమయం లోనే ఏపీ, కర్నాటక అధికారుల సహకారంతో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కన్నయ్య నాయుడిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. ప్రాజెక్టులో నీరు ఉండగానే స్టాప్ లాక్ గేటు అమర్చి నీరు వృధా కాకుండా రైతాంగానికి ఎంతో మేలు చేశారని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రైతాంగం తరపున కన్నయ్య నాయుడుకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 11న ఎస్ఆర్ఎంలో అంకుర సంస్థల ప్రదర్శన



- వివిధ జిల్లాల నుంచి 500 మంది ఉత్పత్తిదారుల రాక



**అమరావతి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** ఇటీవల ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రీజినల్ స్థాయిలో అంకుర సంస్థల ప్రదర్శనను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబరు 11న భారీ స్థాయిలో దీనిని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. సృజనాత్మకతతో కూడిన నూతన అంకుర సంస్థలను ప్రోత్సహించడం. గ్రామీణ స్థాయిలో సంపదను సృష్టించి ఎక్కువ మందికి ఉపాధి కల్పన అందుబాటులోకి వచ్చేలా ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ కృషి చేస్తోంది. ఇందుకోసం రూరల్ అంకుర్ బస్ యాత్రను ప్రారంభించనుంది. దీనికంటే ముందుగా ఎంపిక చేసిన నగరాల్లో అంకుర సంస్థల ప్రదర్శనలను ఏర్పాటు చేయనుంది. నూతన ఉత్పత్తిదారులు, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, పరిశోధకులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చి వారికి నూతన అంకుర సంస్థల ఏర్పాటు అవసరాన్ని తెలియపర్చనుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సృజన శీలురైన మహిళలు తయారు చేసే వస్తువులు, ఇతరత్రా ఉత్పాదకతలకు సరైన మార్కెటింగ్ కల్పించే లక్ష్యంతో ప్రాంతీయ స్థాయిల్లో ప్రదర్శనలు నిర్వహించి వారిని ప్రోత్సహించనుంది. ఇందుకోసం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని ఎంపిక చేసింది. సెప్టెంబరు 11న ఇక్కడ జరిగే అంకుర సంస్థల ప్రదర్శనలకు వివిధ ప్రాంతాల నుంచి 500 మందికి పైగా ఉత్పత్తిదారులు హాజరు కానున్నారనీ, వీరు తయారు చేసిన వస్తువులతో ప్రత్యేక ఎగ్జిబిషన్ నిర్వహించనున్నామని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ శంకర్ త్రిపాఠి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ ఎగ్జిబిట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఫైనల్ పోటీలకు పంపడం జరుగుతుందనీ, ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ లీడర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారని తెలిపారు.

# రియాక్టర్ పేలుడు ఘటన

## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు






**అమరావతి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనలో 16 గురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది అనే సమాచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉన్నతాధికారులను, పరిశ్రమల శాఖ అధికారులను అక్కడే ఉండి పూర్తి స్థాయి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం అదేశించారు.

# మళ్ళీ సర్వీసు కోసం ప్రవీణ్ ప్రకాష్ ఆరాటం!



### ప్రభుత్వ పెద్దల అనాసక్తి
### కలిసేందుకు సమయం ఇవ్వని లోకేష్

**విజయవాడ, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో ఒక వెలుగు వెలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రవీణ్ ప్రకాష్, చంద్రబాబు సీఎం అయ్యాక, స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేయటం, దానిని ప్రభుత్వం ఆమోదించటం జరిగింది. కానీ ఇటీవల ప్రవీణ్ ప్రకాష్, మళ్ళీ ప్రభుత్వానికి, ధరఖాస్తు చేస్తూ, తాను స్వచ్ఛంద పదవి విరమణ ధరఖాస్తు చేసేటప్పుడు, తన మైండ్ బాగా లేదని, పొరపాటుగా స్వచ్ఛంద పదవి విరమణకు ధరఖాస్తు పెట్టానని, ప్రభుత్వం కూడా ఆమోదించిందని, కానీ మళ్ళీ తనని సర్వీస్ లోకి తీసుకోవాలని దరఖాస్తు పెట్టారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా, అందుకు సుముఖంగా వున్నారని ఒక వైపు ప్రచారం జరుగుతోంది. అదేమీ లేదని ప్రభుత్వ వర్గాలు ఖండిస్తున్నాయు. ఒకసారి స్వచ్ఛంద పదవి విరమణకు, ప్రభుత్వం ఆమోదం తెలిపాక, మళ్ళీ సర్వీస్ లోకి తీసుకునే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు చెబుతున్నారు. ప్రవీణ్ ప్రకాష్ ధరఖాస్తు పెట్టారంటే, ఏదో జరగబోతుంది అని సచివాలయంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు మంత్రి లోకేష్ రెడ్ బుక్‌లో ప్రవీణ్ ప్రకాష్ పేరు ఉందన్న ప్రచారంతో ఆయనను కలిసేందుకు సమయం కోరినట్లు బయటకు పొక్కింది. అంతే కాక లోకేష్‌ని, ఒంటరిగా, ప్రవీణ్ ప్రకాష్ కలిసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. కానీ అది నిజం కాదు.

# వైసీపీ హయాంలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం



### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శ

**నెల్లూరు, ఆగస్టు 21(ఆంధ్రపత్రిక):** వైకాపా హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పనులు చేయకుండా నిలిపేశారన్నారు. నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి, తెదేపా నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరిగేషన్‌పై మాజీ సీఎం జగన్‌కు చిత్తశుద్ధి, అవగాహన లేదని మండిపడ్డారు. వైకాపా పాలనలో రైతులు నాశనమయ్యారన్నారు. 'సోమశిల ప్రాజెక్టుకు పూర్వ వైభవం తీసుకొస్తాం. దెబ్బతిన్న కాంక్రీట్ పనులు వచ్చే సీజన్‌కు పూర్తి చేసేలా ప్రణాళిక రచిస్తున్నాం. రాళ్లపాడు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం వరదల్లో సోమశిల జలాశయం దెబ్బతిన్నా జగన్ ప్రభుత్వం పటించుకోలేదు. రైతుల ఆందోళనను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకస్మికంగా వచ్చి రైతులతో ప్రజావేదిక నిర్వహించారు. జగన్‌లా పోలీసు బలగాలు లేవు, తెరలు మాటున రాలేదు, ఒక్క చెట్టునూ తొలగించ లేదు. సోమశిల వద్ద దెబ్బతిన్న పనులను సీఎం పరిశీలించారు. విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. భవిష్యత్‌పై ప్రణాళిక, అవగాహన లేని నాయకుడు జగన్‘ అని ఆనం వ్యాఖ్యానించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి..
### ఈ ఘటనపై ఏపీ మంత్రి గొట్టిపాటి సీరియస్
### ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలి
### రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచన
### విద్యుత్ తీగలు వేలాడుతున్న ప్రాంతాలను తక్షణమే గుర్తించాలి
### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుంది



**కడప,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** కడపలో విద్యుత్ షాక్ కొట్టి ఓ విద్యార్థి చనిపోయిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సీరియస్ అయ్యారు. వరుస ఘటనలపై సీఎండీలతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ వైర్ లాగడానికి ప్రయత్నించిన తరుణంలో విద్యుత్ తీగ కిందపడినట్లు అధికారులు వివరించారు. విద్యుత్ తీగలు వేలాడుతున్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి వాటికి మరమ్మతులు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేసారు. కడప ఘటన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కడప నగరంలోని అగాడి వీధిలో విద్యుత్ తీగలు తగిలి ఓ విద్యార్థి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మరో విద్యార్థి తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మధ్యాహ్నం తన్వీవుల్ రెహమాన్(11), అద్నాన్(10) అనే విద్యార్థులు స్కూల్‌కు వెళ్తుండగా.. తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. ఇద్దరు విద్యార్థులు అక్కడే కుప్పకూలిపోయారు. విద్యుత్ షాక్ వల్ల చెలరేగిన మంటల్లో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా తన్వీవుల్ రెహమాన్ అనే విద్యార్థి మృతి చెందాడు. అద్నాన్ అనే విద్యార్థికి తీవ్ర గాయాలు కాగా.. నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# సీసీ ఫుటేజ్ సమర్పించాలి

### టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు విచారణ

**అమరావతి, ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయానికి పోలీసులు నోటీసులు అంటించారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి రోజు సీసీ ఫుటేజ్ సమర్పించాలని నోటీసులు ఇచ్చారు. ఘటన జరిగిన రోజు వైకాపా కార్యాలయం నుంచి ఎవరెవరు బయల్దేరారనే అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు. 2021 అక్టోబర్ 19 నాటి సీసీ ఫుటేజ్ సమర్పించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు ఇదే ఘటనకు సంబంధించి వైకాపా నేత దేవినేని అవినాష్‌కు పోలీసులు నోటీసులిచ్చారు. గుణదలలోని ఆయన ఇంటికి అంటించారు. తాము చెప్పిన రోజు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.




# ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా



**అమరావతి,ఆగస్టు 21 (ఆంధ్రపత్రిక):** ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. సెప్టెంబర్ 2 నుంచి 9వరకు (7వ తేదీ మినహా) జరగాల్సిన ఈ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఏపీపీఎస్సీ వెల్లడించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సవరించిన షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు పేర్కొంది. ఏపీలో మొత్తం 81 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం 1,48,881 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 4,496మంది మాత్రమే మెయిన్స్‌కు అర్హత సాధించారు.

# దేశంలోనే బెస్ట్ ఇండస్ట్రీ పాలసీ రూపొందిస్తాం

### రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం
### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఊతమిస్తాం.
### సింగిల్ విండో పాలసీన సమర్థవంతంగా అమలు చేస్తాం.
### యువతలో నైపుణ్యాలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటాం.
### యువతకు ఉపాధి కల్పనపై దృష్టిపెడతాం.
### - రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్,




వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా దేశంలోనే బెస్ట్ ఇండస్ట్రీ పాలసీని రూపొందించనున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. నూతన ఇండస్ట్రీ పాలసీ రూపకల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఐఐసీ, సీఐఐల సంయుక్త ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ సమావేశం విజయవాడలోన ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం జరిగింది. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు టీ.జి.భరత్ వర్చువల్‌గా తన సందేశాన్ని అందించారు. స్టేక్ హోల్డర్స్ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తుండటం శుభసూచకమన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఊతమిస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. సింగిల్ విండో పాలసీని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. సింగిల్ విండో పాలసీ అమలులో భాగంగా నెలకు రెండు సార్లు సమావేశాలు నిర్వహించి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటో రంగం, బయోటెక్ రంగాలతో పాటు అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పించి ఏపీని పారిశ్రామిక రంగంలో దేశంలోనే టాప్‌గా నిలబెట్టాలన్న లక్ష్యంతో ముందు సాగుతున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లు, గ్రాడ్యుయేట్లు ఉన్నారని ఇది రాష్ట్రానికి బలమని, వారిలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంచి స్థానికంగానే వారికి ఉపాధి కల్పించడమే ధ్యేయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం (పిపిపి పార్టనర్ షిఫ్) తో అద్భుతాలు సృష్టించవచ్చాని, ఎంఎస్ఎంఈ ల స్థాపనతో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి లభిస్తుందన్నారు. ఎంఎస్ఎంఈల స్థాపనకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. టెక్స్ టైల్ రంగంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి, ఉద్యోగకల్పన జరుగుతుందని మంత్రి తెలిపారు. పరిశ్రమల శాఖామంత్రి టిజి భరత్ వర్చువల్‌గా స్టేక్ హోల్డర్స్ తో మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితమే సీఎం చంద్రబాబు ఒక సిఈవోలా పనిచేసి రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారించారని, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించడంతో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు, కంపెనీలు తరలివచ్చాయని గుర్తుచేశారు. నూతన ఇండస్ట్రీ పాలసీని వంద రోజుల ప్రణాళికలో భాగంగా సెప్టెంబర్ లో తీసుకురానున్నామన్నారు. నూతన ఇండస్ట్రీపాలసీ బెస్ట్‌గా ఉండేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాలసీ రూపొందించడంలో పెట్టుబడులే లక్ష్యంగా ముందకు వెళుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పిస్తామని హామి ఇచ్చారు. రోడ్లు, విద్యుత్, నీరు తదితర మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి టి.జి.భరత్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న స్టేక్ హోల్డర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారి సూచనలు, సలహాలను ఖచ్చితంగా స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. అలాగే స్టేక్ హోల్డర్స్ సమస్యలను విన్నవించగా వాటిని పరిష్కరిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చేనేత, జౌళి శాఖ సెక్రటరీ కె.సునీత, ఇండస్ట్రీస్ శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, పరిశ్రమల వాణిజ్య శాఖ డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ జి. రేఖారాణి, సీఐఐ ఏపీ ఛైర్మన్ వి.మురళీ కృష్ణ, సీఐఐ ఏపీ మాజీ ఛైర్మన్ జెఎస్ఆర్కె ప్రసాద్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ అభిషేక్ కిషోర్, స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.




విజయవాడలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత మధు యాస్కీ గౌడ్.. | ఆంధ్రపత్రిక ఫోటో: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com